వరిపంటకు గడ్డి మందు పిచికారీ

నవతెలంగాణ-మాడుగులపల్లి



గుర్రప్పగూడెం గ్రామంలోని కొలిపాక సోని కి తన తండ్రి వరకట్నం కింద ఇచ్చినటువంటి భూమి సర్వేనెంబర్ 472 లో ఎకరం భూమిలో తన అన్న అయిన సిలువేరు వెంకన్న గత మూడు రోజుల క్రితం రాత్రి ఎవరూ లేని సమయంలో నా పొలంలో కలుపు మందు పిచికారి చేసి నాశనం చేశాడని శుక్రవారం రోజు ఆమె ఆవేదన వ్యక్తం చేసింది.మా నాన్న నాకు వారసత్వంగా ఇచ్చినటువంటి భూమిని అదే గ్రామానికి చెందిన పల్నాటి అనంతరెడ్డి అనే వ్యక్తికి కౌలుకి ఇవ్వగా గత ఎనిమిది సంవత్సరాల నుండి తను పొలం కౌలుకు చేస్తూ నాకు కౌలు ఇస్తున్నాడని, నా తోడబుట్టిన అన్నే నాకు ఈ పొలం నీది కాదని నీకు ఇచ్చేది లేదని నాపై కక్ష పెంచుకొని ఇలా నోటి కాడికి అంద వచ్చిన పంటను కలుపు మందు కొట్టి నాశనం చేయడం బావ్యం కాదని తనపై కఠినమైన చర్య తీసుకోవాలని ఆమె కోరారు.

విశాఖ ఇండస్ట్రీలో జనరల్ హెల్త్ క్యాంపు నిర్వహణ

నవతెలంగాణ-మాడుగులపల్లి



మండలంలోని గజలాపురం గ్రామ పరిధిలోగల విశాఖ ఇండస్ట్రీలో శుక్రవారం పెద్దదేవులపల్లి ప్రైమరీ హెల్త్ సెంటర్ ఆధ్వర్యంలో మెడికల్ క్యాంపు నిర్వహించారు. టి హబ్ జనరల్ క్యాంపు నిర్వహణలో ఇండస్ట్రీ కార్మికులకు పలు రకాలు నిర్వహించి వారికి తగిన మందులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ సుధీర్ కుమార్, హెచ్ ఈ ఓ వెంకటయ్య, సూపర్వైజర్లు నరసింహ, ధనమ్మ, ఎం.ఎల్.హెచ్.పి జిల్లా ప్రతిభ,ఎల్ టి చందర్ సింగ్ నాయక్, ఎల్ డి సి సీతారాములు, ఏఎన్ఎంలు పుష్ప, జయరాని, ఆశా కార్యకర్తలు లింగమ్మ, విక్టోరియా, సైదమ్మ సత్యవతి తదితరులు పాల్గొన్నారు.

ఏఎస్ఓల ఫౌండేషన్ శిక్షణా పర్యటన ముగింపు

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

కేంద్ర సెక్రటేరియట్ సర్వీస్ 2022 బ్యాచ్ సహాయ సెక్షన్ అధికారుల ఎంసిఆర్హెచ్ఆర్డి లో ఫౌండేషన్ కోర్స్ శిక్షణ లో బాగంగా నల్గొండ జిల్లా లో ఈ నెల 16 నుండి 20 వరకు 5 రోజులు పర్యటన ముగిసింది.శుక్రవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం లో సెంట్రల్ సెక్రటేరియట్ సర్వీస్ లో పని చేస్తున్న 25 మంది సహాయ సెక్షన్ అధికారులు జిల్లాలో పర్యటన ముగిసిన అనంతరం జిల్లా కలెక్టర్ అర్వి.కర్ణన్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్ లతో సమావేశ మయ్యారు. మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల సంస్థ లో అక్టోబర్ 3 నుండి డిసెంబర్ 1 వరకు ఫౌండేషన్ శిక్షణా కార్యక్రమం నిర్వహిస్తున్నారు.ఇందులో భాగంగా నల్గొండ జిల్లాకు విచ్చేసిన 25 మంది ఏఎస్ఓ లు జిల్లాలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు జరుపుతున్న అభివృద్ధి కార్యక్రమాలు పరిశీలించారు. ఈ బృందం నల్గొండ మండలం అనేపర్తి,మిర్యాలగూడ మండలం శ్రీనివాస నగర్,దామరచర్ల మండలం వాడ పల్లి,చిట్యాల మండలం ఉరుమడ్ల, మును గోడ్ మండలం పలి వెల గ్రామాల్లో 5 రోజులు శిక్షణా లో బాగంగా పర్యటించారు.గ్రామాల్లో పల్లె ప్రకృతి వనాలు, క్రీడా ప్రాంగణాలు, వైకుంఠ ధామం లు,దళిత బంధు,గొర్రెల పంపిణీ,ఉపాధి హామీ పథకాలు అమలు పరిశీలించారు. ఈ బృందం లో 25 మంది సభ్యులు 5 గురు చొప్పున 5 గ్రామాల్లో పర్యటించి గ్రామాల్లో సాంఘిక,ఆర్థిక పరిస్థితులు,గ్రామాల్లో దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న భూమి లేని పేద లు, కూలీ లు ఎదురు కొంటున్న పరిస్థితులు, సమస్యలు,అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు,జీవన స్థితి గతులలో మార్పులు వారు అధ్యయనం చేశారు.వీరితో పాటు జిల్లా కలెక్టర్ కార్యాలయం లోని ప్రాంతీయ శిక్షణా కేంద్రం మేనేజర్ పి.వెంకటేశ్వర్లు ఉన్నారు.



మిర్యాలగూడ : కేంద్ర ప్రభుత్వ వివిధ మంత్రి త్వ శాఖలలో నూతనంగా నియ మింప బడ్డ అసిస్టె ంట్ సెక్షన్ ఆఫీసర్లు మిర్యాల గూడ మండ లంలో అధ్యయ నాన్ని శుక్రవారం పూర్తి చేశారు. గ్రామాల్లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పథకాల అమలుపై మిర్యాలగూడ మండలంలో 4రోజుల అధ్యయనాన్ని పూర్తి చేసుకున్న అనంతరం ఐదుగురు సభ్యులు రిశబ్ దహారియ, హార్దక్ ముఖర్జీ, దిలీప్ కుమార్, అభయ్ రాజ్ సక్సేనాలను ఎంపీడీఓ గార్లపాటి జ్యోతిలక్ష్మి, సర్పంచ్ బి. వెంకటరమణ చౌధరీ, ఎంపిఓ టీ. వీరారెడ్డిలు పూలమాలలు, శాలువాలతో ఘనంగా వీడ్కోలు పలికారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి అనిత తదితరులు పాల్గొన్నారు.

రమేశ్‌రెడ్డి మృతి సీపీఐ (ఎం)కు తీరని లోటు

- సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు

చెరుపల్లి సీతారాములు

నవతెలంగాణ-చిట్యాల



చిట్యాల మండలం పిట్టంపల్లి గ్రామ సీపీఐ (ఎం) సీనియర్ నాయకులు సింగిరెడ్డి రమేష్ రెడ్డి మృతి పార్టీకి తీరనిలోటని ఆ పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు అన్నారు.శుక్రవారం పిట్టంపల్లి గ్రామానికి విచ్చేసి రమేష్ రెడ్డి భౌతికకాయాన్ని సందర్శించి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో సీపీఐ(ఎం)ని నిర్మించడంలో కీలక పాత్ర పోషించిన వ్యక్తి రమేష్ రెడ్డి ఎన్నో ఆటు పోట్లకు గురైన, అతివాద, మితవాద దాడులకు వ్యతిరేకంగా నికరంగా నిలబడి గ్రామంలో పార్టీని నిలబెట్టిన అగ్ర నాయకుడు రమేష్ రెడ్డి కొనియాడారు. కార్యకర్తలు తయారు చేయడంలో, యువతి, యువకులను క్రమశిక్షణలో పెట్టడంలో, నమ్మిన సిద్ధాంతం కోసం కట్టుబడి పని చేయాలని చెప్పినటువంటి నిజమైన కమ్యూనిస్టు రమేష్ రెడ్డి తెలిపారు. నమ్మిన సిద్ధాంతం కోసం కడదాక నిలబడిన రమేష్ రెడ్డి ఆశయాలను ముందుకు తీసుకుపోతామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు అవిశెట్టి శంకరయ్య, మల్లం మహేష్ రూరల్ మండల కార్యదర్శి అరూరి శ్రీనివాస్ మండల కమిటీ సభ్యులు కత్తుల లింగస్వామి, ఐతరాజు నరసింహ, మెట్టు నరసింహ, మెట్టు పరమేష్, నెల్లికంటి నరసింహ, నాతి వెంకటరామయ్య, పంది నరేష్, నాతి కిరణ్, ఇస్తారి, నరసింహ, సత్తిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మేకల అభినవ్ స్టేడియంలోనే దుకాణాలు ఏర్పాటు చేయాలి

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

బాణసంచా దుకాణాల యజమానులు అనుమతి పొందిన వారు నల్గొండ పట్టణం లో మేకల అభినవ్ ఔట్ డోర్ స్టేడియం లో మాత్రమే దుకాణాలు ఏర్పాటు చేసుకోవాలని, రహదారులు,ఓపెన్ స్థలాల్లో ఎక్కడ కూడా దుకాణాల ద్వారా అమ్మకాలు జరప రాదని నల్గొండ రెవెన్యూ డివిజనల్ అధికారి రవి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. రహదారులపై,ఓపెన్ స్థలాల్లో అనుమతి లేకుండా బాణసంచా అమ్మకాలు జరిపితే దుకాణాలు సీజ్ చేయటం తో పాటు వారి పై ఎక్స్ ప్లోజీవ్ చట్టం ప్రకారం కేసులు నమోదు చేసి నిబంధనల మేరకు చర్యలు తీసుకోనున్నట్లు పేర్కొన్నారు.

హామీల అమలులో బీఆర్ఎస్ విఫలం

నవతెలంగాణ-మర్రిగూడ

ఎన్నికల సందర్భంగా ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో బీఆర్ఎస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని టీడీఈ మునుగోడు నియోజకవర్గ ఇన్‌చార్జ్ జక్కలి ఐలయ్య యాదవ్ అన్నారు.శుక్రవారం మండల కేంద్రంలో మండల అధ్యక్షుడు దోమల వెంకన్న అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన ప్రత్యేక అతిథిగా హాజరై మాట్లాడారు.గత ఎన్నికల హామీలను పూర్తి చేయని బీఆర్ఎస్ పార్టీని కొత్తగా విడుదల చేసిన ఎన్నికల మేనిఫెస్టోను ప్రజలు నమ్మే స్థితిలో లేరన్నారు. చర్లగూడెం,కిష్టరాంపల్లి భూ నిర్వాసితుల డిమాండ్లను పరిష్కరిస్తానని హామీ ఇచ్చి బిఆర్ఎస్ ప్రభుత్వం అవి నెరవేర్చకుండా నిర్వాసితులను మోసం చేసిందన్నారు. ఈ సమావేశంలో టీసీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పగడాల లింగయ్య, రాష్ట్ర నాయకులు ముద్దం శ్రీనివాస్,పుప్పాల యాదయ్య,సత్యనారాయణ రెడ్డి,వావిళ్ళ సత్తయ్య,శ్రీరాములు,బూరెల మల్లేష్, భూపతయ్యా,మునగాల శ్రీనివాసరావు,యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.



చిరుమర్తిని గెలిపించాలని ప్రచారం

నవతెలంగాణ-నకిరేకల్



టిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చిరుమర్తి లింగయ్యను ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరుతూ టిఆర్ఎస్ ఆధ్వర్యంలో నకిరేకల్ పట్టణంలో ఎన్నికల ప్రచారం నిర్వహి ంచారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ రాచకొండ శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో ఇంటింటికి తిరుగుతూ ఓట్లు అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ వైస్ చైర్మన్ మురారి శెట్టి ఉమారాణి కృష్ణమూర్తి, పట్టణ అధ్యక్షుడు ఎల్లపురెడ్డి సైదిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్‌ను గెలిపించండి

నవతెలంగాణ-నకిరేకల్



రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని మాజీ ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ నకిరేకల్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి వేముల వీరేశం కోరారు. శుక్రవారం పట్టణంలోని తొమ్మిదో వార్డులో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను అనుసరిస్తుందని విమర్శి ంచారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారులకు వస్తే ఆరు గ్యారెంటీ పథకాలను అమలు చేస్తుందని హామీ ఇచ్చారు. రానున్న ఎన్నికల్లో చేయి గుర్తుకు ఓటు వేసి తనను ఎమ్మెల్యేగా గెలిపిస్తే నకిరకల్ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తానని పేర్కొన్నారు. ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

విశ్వరూప మహాసభను విజయవంతం చేయాలి

నవతెలంగాణ- కొండమల్లేపల్లి



నవంబర్ 7వ తేదీన హైదరాబాద్‌లో నిర్వహించనున్న మాదిగల విశ్వరూప మహాసభను విజయవంతం చేయాలని ఆ సంఘం రాష్ట్ర సంయుక్త కార్యదర్శి వనుకుల సత్యనారాయణ, రాష్ట్ర అధ్యక్షులు మల్లెపాక వెంకన్నలు అన్నారు. శుక్రవారం పట్టణ కేంద్రంలో విశ్వరూపం మహాసభ కరపత్రాన్ని విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాదిగల హక్కుల సాధన కోసం ప్రతి ఒక్క మాదిగ ఉద్యమించాలని ఈ విశ్వరూప మహాసభకు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మల్లెపాక వెంకన్న, మామిడి సైదులు, జిల్లా అధ్యక్షులు ముడి అంజయ్య, పొట్ట రాములు, ఎంఆర్పిఎస్ మండల ఇన్చార్జి అందుగుల తిరుపతి ,తదితర ఎమ్మార్పీఎస్ నాయకులు పాల్గొన్నారు.

చందుపట్లలో దుర్గామాతకు ప్రత్యేక పూజలు

నవతెలంగాణ-నకిరేకల్



మండలంలోని చందుపట్ల గ్రామంలో వివేకనంద యువజన మండలి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన దుర్గాదేవి నవరాత్రోత్సవాలలో భాగంగా శుక్రవారం టిఆర్ఎస్ నాయకులు బాచుపల్లి గంగాధరరావు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మత్యసంఘం అధ్యక్షుడు మంగినపల్లి వెంకటయ్య, బెజవాడ లక్ష్మినారాయణ, కొటగిరి రాధాకృష్ణ, పుట్ట రాజు, కొప్పు నాగరాజు, తడ్వాయి శేఖర్, కొప్పు భరత్, కొటగిరి నాగరాజు, నాగారం శ్రీకాంత్, కొప్పు సందీప్, కాటం శంకర్, కొల్లు వివేక్, కొప్పు గణేష్, కొప్పు మహేష్, రాచూరి పరుషరామ్, బెజవాడ శివ, కొండ కోటేష్, రాచూరి శేఖర్,చెవుగోని రాజశేఖర్, పెద్ది సందీప్ పాల్గొన్నారు.

ముగిసిన ఈవీఎంల ర్యాండమైజేషన్ ప్రక్రియ



- కలెక్టర్ ఆర్‌వీ.కర్ణన్

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో శుక్రవారం సాయంత్రం ఎన్నికల సంఘం ఆదేశాల ప్రకారం అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులు , రిటర్నింగ్ అధికారులు, సంబంధిత ఎన్నికల విభాగం సిబ్బంది సమక్షంలో పూర్తి ఆన్లైన్ విధానం ద్వారా బ్యాలెట్ యూనిట్,కంట్రోల్ యూనిట్, వివి ప్యాట్స్ ల కేటాయింపు (ర్యాండమై జేషన్ ప్రక్రియ) పూర్తి అయ్యిందని కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని అరు అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించి ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్స్ (ఈ.వి.ఎం) బ్యాలెట్ యూనిట్స్, కంట్రోల్ యూనిట్స్, వివిప్యాట్స్, కేటాయింపు ప్రక్రియ పూర్తి చేశామని నేడు ఉదయం నల్గొండ,మిర్యాలగూడ,దేవరకొండ,నకిరేకల్,నాగార్జున సాగర్,మును గోడ్ నియోజకవర్గాల పరిధిలోని స్ట్రాంగ్ రూములకు పోలీస్ భద్రత మధ్య తరలించడం జరుగుతుందని తెలిపారు. ఎన్నికలకు సంబంధించి ప్రతి నియోజకవర్గ కేంద్ర పరిధిలో ప్రత్యేక హెల్ప్ డేస్ లు ఏర్పాటు చేయడం జరిగిందని, టోల్ ఫ్రీ (1950) లకు ఎన్నికలకు సంబంధించి ఏదైనా సమస్యలు, ఫిర్యాదులు ఉంటే ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో అరు నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారులు (స్థానిక అదనపు కలెక్టర్) హేమంత్ కేశవ్ పాటిల్,అదనపు కలెక్టర్(రెవెన్యూ) జె.శ్రీనివాస్, రవి ,శ్రీ రాములు, చెన్నయ్య,దామోదర రావు, సీపీఐ(ఎం) నుండి నర్సిరెడ్డి, బీఆర్ఎస నుండి పిచ్చయ్య, బిఎస్పి నుండి వి.యాద గిరి, టిడిపి నుండి మల్లి జార్జున్,ఎంఐఎం నుండి షేక్ మెయిన్,కాంగ్రెస్ నుండి అశోక్,బి జె పి నుండి లింగ స్వామి, ఎన్నికల డిటి.విజయ్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

మరోసారి ఆశీర్వదించి గెలిపించాలి

- ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు

నవతెలంగాణ-అడవిదేవులపల్లి



నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసి చూపించానని మరోసారి ఆశీర్వదించి గెలిపించాలని మిర్యాలగూడ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి నల్లమోతు భాస్కరావు అన్నారు. శుక్రవారం అడవిదేవులపల్లి మండలంలోని ఉల్సాయి పాలెం, గోన్యతండ, కొత్తూరు , చాంప్లా తండా , జీలకర్ర కుంట తండా, అడవిదేవులపల్లి గ్రామాల్లో ప్రగతి యాత్ర నిర్వహించారు. గిరిజన తండాల ప్రజలు, మహిళలు తండోప తండాలుగా తరలివచ్చి అపూర్వంగా స్వాగతించారు. పలువురు శాలువాలు, పూల దండలతో అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమలు కాని హామీలతో ఓట్లు కోసం వస్తున్న పగటివేషగాల మాటలు నమ్మొద్దన్నారు.అడవి దేవులపల్లి మండలంలోని ప్రతి తండ, ప్రతీ గ్రామం ప్రజలతో తనకు సుదీర్ఘకాలం అనుబంధం ఉందన్నారు. గ్రామాలు, తండాలు అభివృద్ధిపై సుదీర్ఘకాలం ప్రత్యేక దృష్టి సాధించానని, అందులో భాగంగానే, రోడ్లు, విద్యుత్, సాగునీరు, త్రాగు నీటి సమస్యలు పరిష్కారం కోసం కృషి చేసానన్నారు. తేలాండ్ భూములు కలిగిన ఈ ప్రాంతానికి లిఫ్ట్ ఇరిగేషన్ స్కీం మంజూరు చేయించడం జరిగిందన్నారు. పోడు పట్టాలు, అసైన్డ్ భూముల పట్టాలు పంపిణీ చేసామన్నారు. నవంబర్ 30 న జరుగనున్న సాధారణ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మెన్ దగ్గింపూడి నారాయణరెడ్డి, ఎంపిపి ధనావత్ బాలాజీ నాయక్, జడ్పిటిసి కుర్రా సేహ్యానాయక్, వైస్ ఎంపిపి కురాకుల మల్లేశ్వరి గోపీనాథ్, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు కురాకుల చినరామయ్య, మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు కొత్తు మర్రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ బండి వెంకటేశ్వర్లు,బిఆరెస్ నాయకులు పోలు నాగార్జున, కోటేశ్వరరావు , ఎంపీటీసీ పేర్ల లింగయ్య, కో ఆప్షన్ నెంబర్ బాబ్జాన్ ,ఏఎంసీ చైర్మన్ భైరంబుచ్చయ్య, సర్పంచులు, ఎంపీటీసీలు, ఉప సర్పంచులు, వార్డు సభ్యులు, గ్రామశాఖ అధ్యక్షులు, ప్రజలు పాల్గొన్నారు.

మిషన్ కుడుతూ కంచర్ల భూపాల్‌రెడ్డి ప్రచారం

నవతెలంగాణ- నల్గొండ కలెక్టరేట్

బిఆర్ఎస్ నల్లగొండ నియోజకవర్గం శాసనసభ అభ్యర్థి కంచర్ల భూపాల్ రెడ్డి శుక్రవారం 5వ రోజు ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. పట్టణంలోని 7వ, 6వ, 25వ వార్డులలో ప్రచారం కొనసాగించారు. ఓ వార్డులోని ఇంటిలో మిషన్ కుడుతూ ప్రచారం చేశారు. కారు గుర్తుపై ఓటు వేసి మరొకసారి ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో 7 వ వార్డు కౌన్సిలర్ మారగోని భవాని గణేష్, 6వ వార్డు ఇంచార్జ్ కుందూరు ప్రవీణ్ కుమార్, 25 వ వార్డు ఇంచార్జ్ మాతంగి అమర్ తో తో పాటు ఆయా వార్డులోని స్థానిక నాయకులు, కార్యకర్తలు, మహిళలు, పాల్గొన్నారు.

కారును ఢీకొట్టిన లారీ

నవతెలంగాణ-మాడుగులపల్లి

లారీ కారును వెనుకనుండి ఢీ కొట్టిన సంఘటన మండల పరిధిలో గల టోల్ ప్లాజా వద్ద శుక్రవారం జరిగింది. ఎస్ఐ క్రైగూరి నరేష్ వివరాలు ప్రకారం.. మిర్యాలగూడ కు చెందిన ఎం.రామానుజ చార్యులు,తన భార్య మంగా తాయరు తో తన స్విఫ్ట్ కారులో హైదరాబాద్ కు వెళ్తున్నారు. మార్గమధ్యలో టోల్ ప్లాజా వద్ద కారు వెనుక నుంచి లారీ ఢీ కొట్టింది. కారులో ప్రయాణిస్తున్న వారికి ఎవరికి దెబ్బలు తగలలేదని ఎస్ఐ తెలిపారు..రామానుజ చార్యులు స్నేహితుడు అయిన అనంత రెడ్డి ఫిర్యాదుపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నామని తెలిపారు.హైదరాబాదు నుండి మిర్యాలగూడ వస్తున్న మిర్యాలగూడ శాసనసభ్యులు నల్లమోతు భాస్కరరావు వారిని పరామర్శించారు.

వివిధ హోదాలో పనిచేస్తున్న విద్యుత్ ఉద్యోగులకు సన్మానం

నవతెలంగాణ-చండూరు

స్థానిక సత్య ఐ టి ఐ కళాశాలలో 1997 నుంచి 2023 వరకు చదివి విద్యుత్ సంస్థలలో వివిధ రకాల హోదాలో పని చేస్తున్న విద్యుత్ ప్రభుత్వ ఉద్యోగస్థులకు ఆ కళాశాల యాజమాన్యం సన్మానం సభ శుక్రవారం ఆ కళాశాలలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జ్ఞాపికతో పాటు షాలువతో ఘనంగా సన్మానం చేశారు.పలువురు ఉద్యోగస్థులు మాట్లాడుతు ఇదే కళాశాలలో చదివి ఉద్యోగం సాధించడం మాకు ఎంతో గర్వకారణంగా ఉందని , ఒకరికి ఒకరు పరిచయం చేసుకుంటూ ఆనందం వ్యక్తం చేశారు. అనంతరం కళాశాల అధ్యాపకులకు ప్రిన్సిపాల్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కాలేజీ ప్రిన్సిపల్ చంద్రశేఖర్ మాట్లాడుతూ ఇక్కడ చదివి ఉద్యోగాలు సాధించడం కళాశాలకు మంచి పేరు ఇచ్చినందుకు ఆనందంగా ఉందన్నారు. స్థానిక ఎస్సై సురేష్ మాట్లాడుతూ ఇంతటి విజయాన్ని సాందించిన ఉద్యోగస్థులకు, వారి అభివృద్ధికి, సహకరించిన యజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు. చాలామందికి ఉపాధి కల్పించడం ఈ కళాశాల గొప్పదనం అన్నారు. ఈ కార్యక్రమంలో సత్య ఐటిఐ ప్రిన్సిపల్, డైరెక్టర్ చంద్రశేఖర్, మహేష్, వి.మల్లేష్, విజయ్, తీగల, వెంకటేశ్వర్లు, రామస్వామి, క్రాంతి , కృష్ణవేణి ప్రిన్సిపల్ ఆలీ వైస్ ప్రిన్సిపల్ రాజు,తదితరులు పాల్గొన్నారు.



చర్లగూడెం,కిష్టరాంపల్లి ప్రాజెక్టులు పూర్తి చేయాలి

- సీపీఐ(ఎం) జిల్లాకార్యదర్శివర్గ సభ్యులు

పాలడుగు నాగార్జున



నవతెలంగాణ-మర్రిగూడ

చర్లగూడెం,కిష్టరాంపల్లి ప్రాజెక్టులను పూర్తి చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు పాలడుగు నాగార్జున డిమాండ్ చేశారు.శుక్రవారం మండల కేంద్రంలోని ఆ పార్టీ కార్యాలయంలో నీలకంఠ రాములు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పాలకులు వాగ్దానాలు తప్ప పనులు పూర్తి చేయడంలో విఫలమయ్యారన్నారు. భూనిర్వాసితులకు ఆర్ఎన్ఆర్ ప్యాకేజీ ద్వారా ఇండ్లు ఇండ్ల స్థలాలు ఇచ్చి వెంటనే పరిహారం అందించాలన్నారు.ప్రభుత్వం ప్రవేశపెట్టే సంక్షేమ పథకాలు అధికార పార్టీ నాయకులకే కాకుండా గ్రామసభల ద్వారా లబ్ధిదారులను ఎంపిక చేయాలన్నారు.ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న పార్టీలను చిత్తుచిత్తుగా ఓడించాలని పార్టీ నేతలకు పిలుపునిచ్చారు.రాబోయే ఎన్నికల్లో గ్రామ గ్రామాన ప్రజలను చైతన్యవంతం చేయడానికి ఈనెల 28న మర్రిగూడ మండల కేంద్రంలో విస్తృత స్థాయి జనరల్ బాడీ సమావేశం నిర్వహించనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి ఏర్పుల యాదయ్య,కొట్టం యాదయ్య,చల్లం ముత్యాలు,మైల సత్తయ్య,చొప్పరి హనుమంతు, ఉప్పునూతల వెంకటయ్య,తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే ప్రజలకు సంక్షేమ పథకాలు

నవతెలంగాణ-కొండమల్లేపల్లి



కాంగ్రెస్‌తోనే పేదప్రజలకు అన్ని రకాల సంక్షేమ పథకాలు అందుతాయని వైస్ఎంపీపీ కాసర్లవెంకటేశ్వర్లు, కాంగ్రెస్ మండల అధ్యక్షులు వేమన్‌రెడ్డిలు అన్నారు. శుక్రవారం కొండమల్లేపల్లి మండలపరిధిలోని గుర్రపు తండా తన్ని తండాలలో కాంగ్రెస్ ప్రవేశపెట్టినటువంటి ఎన్నికల మేనిఫెస్టో కరపత్రాలను పంపిణీ చేసి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత పది సంవత్సరాల నుంచి ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణ రాష్ట్రాన్ని దోచుకున్నారని, పేద ప్రజలకు సంక్షేమ పథకాలు అందలేదన్నారు. రాబోయే ఎన్నికల్లో కేసీఆర్ మాటలు ప్రజలు ఎవరు నమ్మరని, ప్రతిఒక్కరూ కాంగ్రెస్‌కు వేసి అధికారంలోకి తీసుకురావాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షులు జగన్‌నాయక్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు మంగ్యానాయక్, సేవనాయక్, ఖదీర్, అంజి తదితరులు పాల్గొన్నారు.

వక్ఫ్‌బోర్డు ఆస్తులను కాపాడాం

నవతెలంగాణ-మిర్యాలగూడ



వక్ఫ్ బోర్డు ఆస్తులను కాపాడుతున్నామని ముస్లిం వెల్ఫేర్ సొసైటీ నాయకులు ఎండి మహమూద్ అలీ, అహ్మద్ చావూస్ తెలిపారు. శుక్రవారం స్థానిక కొండల పదాల్లోని ఆశర ఖాన లో విలేకరులతో మాట్లాడారు. మిర్యాల పట్టణంలోని కొండల బజారులో పెద్ద పీర్ల కొట్టం చర్చి బజార్లోని ఇస్లాంపురం వద్ద చిన్న పీర్ల గొట్టం ఉండేదని వాటి స్థలంలో ప్రభుత్వ సహకారంతో 30 లక్షల నిధులతో ఆనాడు కమర్షియల్ కాంప్లెక్స్ నిర్మించామని తెలిపారు. ప్రభుత్వ స్థలాలు అన్యాక్రాంతం కాకుండా ఉండేందుకు ఈ నిర్మాణాలు చేపట్టామన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో చంద్రబాబు హయాంలో వక్ఫ్ బోర్డుకు నిధులు కేటాయించగా ఈ నిర్మాణాలు చేశామని ఆనాడు ఓపెన్ టెండర్ ద్వారా షాపులను అద్దెలకిచ్చేమన్నారు. షాపుల్లో 12 సంవత్సరాలుగా అద్దెగొంటున్న జమీల్ అనే యువకుడు మరో వ్యక్తి సహకారంతో తమ కాంప్లెక్స్ లపై బోర్డు అధికారులకు ఫిర్యాదులు చేశారని దాని ఆధారంగా అధికారులు విచారణ చేపట్టారని తెలిపారు. షాపులు కాంప్లెక్స్ తమ ఆధీనంలోకి తీసుకున్నట్లు వక్ఫ్ బోర్డు పేర్కొన్నదని, కానీ దానికి వ్యతిరేకంగా నేను కోర్టును ఆశ్రయించగా యధాతద స్థానంలోనే నిర్వహణ చేపట్టాలని కోర్టు ఆదేశాలు జారీ చేసినట్టు తెలిపారు. షాపులను తక్కువ కిరాయిలు చూపుతూ ఎక్కువ కిరాయిలకు ఇచ్చినట్లు దుష్ప్రచారం చేస్తున్నారని వాటిని ఖండించారు. కాంప్లెక్స్ ద్వారా వచ్చిన ఆదాయంలో ఏడుశాతం వక్ఫ్ బోర్డు కు చెల్లిస్తున్నామని, మిగిలిన ఆదాయం ముస్లిం మైనార్టీల అభివృద్ధికి సంక్షేమానికి ఖర్చు పెడుతున్నామన్నారు. ఈద్గా అభివృద్ధికి నిధులు ఖర్చు చేస్తున్నామని తెలిపారు. నిర్వహణ పారదర్శకంగా కొనసాగుతుందని అందులో ఎలాంటి అపోహలు పెట్టుకోవద్దని సూచించారు. కోర్టు ఆదేశానుసారం కాంప్లెక్స్ నిర్వహణ తమ కమిటీ చూసుకుంటుందని తెలిపారు. ఈ సమావేశంలో కమిటీ సభ్యులు బాబ్జాని, అబ్దుల్ మన్నాన్ తదితరులు ఉన్నారు.

డీఆర్‌సీ సెంటర్‌ను పరిశీలించిన జిల్లా ఎన్నికల అధికారి

నవతెలంగాణ-నల్లగొండకలెక్టరేట్

ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లలో భాగంగా జిల్లా ఎన్నికల అధికారి,జిల్లా కలెక్టర్ అర్.వి.కర్ణన్ నల్గొండ అసెంబ్లీ నియోజక వర్గానికి సంబంధించి నల్గొండ పట్టణం లోని ఎన్.జి.కళాశాలలో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ అండ్ రిసెప్షన్ సెంటర్ ను శుక్రవారం పరిశీలించారు.సాధారణ ఎన్నికల నోటిఫికేషన్ వెలువడిన నేపథ్యంలో ఎన్నికల సామాగ్రి పంపిణీ, ఈవీఎంలను భద్రపరిచేందుకు స్ట్రాంగ్ రూమ్ లు, ఈ వి.యం.కమిషనింగ్ కు ప్రత్యేక గది,సి.సి.కెమెరాల ఏర్పాటు పరిశీలించారు. రవాణా, పార్కింగ్ సదుపాయాలతో పాటు, భద్రతాపరమైన అంశాలను పరిశీలన జరిపారు. పోలీస్ శాఖ స్ట్రాంగ్ రూం ల వద్ద పటిష్ట మైన భద్రతా ఏర్పాట్లు చేయాలని ఆయన సూచించారు.ఎలాంటి అవాంతరాలకు తావు లేకుండా ఎన్నికల నిర్వహణ సాఫీగా జరిగేలా అన్ని వసతులు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమం లో అర్డిఓ. రవి, సర్వే ల్యాండ్ రికార్డ్స్ ఏడి.శ్రీనివాసులు,తహశీల్దార్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

బీఆర్ఎస్ గెలుపు కోసం సైనికుల్లా పని చేయాలి

నవతెలంగాణ- దేవరకొండ



బీఆర్ఎస్ గెలుపు కోసం గ్రామ స్థాయి నుంచి ప్రతి కార్యకర్త పార్టీ కోసం సైనికుల్లా పని చేయాలని దేవరకొండ శాసన సభ్యులు,బీఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్ర కుమార్ పిలుపునిచ్చారు.దేవరకొండ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శుక్రవారం జరిగిన నేరడుగొమ్ము, చందంపేట మండలాల ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతూప్రతిపక్ష పార్టీల వారు చేస్తున్న తప్పుడు ప్రచారలను నమ్మొద్దని వాటిని తిప్పి కొట్టాలన్నారు. సీఎం కేసీఆర్ పాలన తెలంగాణ రాష్ట్రానికి శ్రీరామరక్ష అన్నారు.దేవరకొండ ఖిల్లాపై మరోసారి గులాబీ జెండా ఎగరడం ఖాయం అని తెలిపారు. నియోజకవర్గం అభివృద్ధి పథంలో దూసుకు పోతుందన్నారు.సీఎం కేసీఆర్ నిరుపేదలకు కావాల్సిన వాటిని సంక్షేమ పథకాల రూపంలో అందజేస్తుండడంతో ప్రజలంతా సుఖసంతోషాలతో వుంటున్నారన్నారు.రైతు సంక్షేమమే సీఎం కేసీఆర్ ధ్యేయం అన్నారు.ఈసమావేశంలో జడ్పీటీసీ కేతావత్ బాలు నాయక్, బీఆర్ఎస్ మండలాల అధ్యక్షులు లోకసాని తిరపతయ్య, ముత్యాల సర్వయ్య,ఎంపీపీ సలహాదారుడు బాణావత్ హన్మ నాయక్,సర్పంచుల ఫోరం అధ్యక్షుడు దొండేటి మల్లా రెడ్డి,రైతు బంధు అధ్యక్షుడు బోయపల్లి శ్రీనివాస్ గౌడ్,మాజీ ఎంపీపీ ఏర్పుల గోవింద్ యాదవ్,యసాని రాజవర్ధన్ రెడ్డి,కేతావత్ లక్ష్మణ్ నాయక్,గోసుల అనంతగిరి,రమావత్ మోహన్ కృష్ణ,కేతావత్ రవీందర్,బైరెడ్డి కొండల్ రెడ్డి,కేతావత్ శంకర్ నాయక్,లోక్య నాయక్,శేప్ప నారాయణ, వీర రెడ్డి,బొల్లు రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
సూర్యాపేట
2
శనివారం | అక్టోబర్ 21. 2023 | www.navatelangana.com

బహిరంగ సభను విజయవంతం చేయాలి

నవతెలంగాణ-తిరుమలగిరి

నవంబర్ 7న హైదరాబాద్‌లో జరిగే మాదిగల విశ్వరూప మహాపాదయాత్ర బహిరంగ సభను విజయవంతం చేయాలని మాదిగ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు చల్లగుండ్ల సోమన్న, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి జానకి రాములు పిలుపునిచ్చారు.శుక్రవారం తిరుమలగిరి తెలంగాణ చౌరస్తాలో బహిరంగసభ విజయవంతం కోసం కరపత్రాన్ని విడుదల చేసి మాట్లాడారు. పార్లమెంట్ సమావేశంలో వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టాలని రాష్ట్ర ప్రభుత్వాలు కేంద్రంపై ఒత్తిడి తేవాలని కోరారు.ఈ సమావేశంలో జిల్లా నాయకులు ఆర్.యాదయ్యమాదిగ, బి.నాగార్జున మాదిగ, కే.అంజయ్య మాదిగ, తదితరులు పాల్గొన్నారు.



ధాన్యం కొనుగోలుకేంద్రాలు ప్రారంభం

నవతెలంగాణ-నూతనకల్

మండల కేంద్రంతో పాటు మండలపరిధిలోని ఆయా గ్రామాలలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించామని మండల స్పెషల్ ఆఫీసర్ సుధాకర్‌రెడ్డి తెలిపారు.శుక్రవారం మండలపరిధిలోని యడవల్లిలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించి మాట్లాడారు. రైతులు తేమ శాతం కలిగిన, నాణ్యమైన ధాన్యాన్ని, తీసుకువచ్చి ప్రభుత్వ మద్దతు ధరలను పొందాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఏపీఎం కర్నాకర్, సీసీలు ముత్తయ్య, నిర్వాహకులు భాగ్యలక్ష్మి, ఉమా, రైతులు తదితరులు పాల్గొన్నారు.



నియోజకవర్గ అభివృద్ధికి ..

రోజుకు 18 గంటలు పని చేశా



- ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి

నవతెలంగాణ-హుజూర్‌నగర్

హుజూర్‌నగర్ నియోజకవర్గ అభివృద్దే ధ్యేయంగా పెట్టుకొని రోజుకు 18 గంటలు పని చేశా.నా కుటుంబ సభ్యులకు కూడా ఈ నాలుగేండ్ల కాలంలో తగిన సమయం వెచ్చించలేకపోయా అభివృద్ధి ధ్యేయంగా పనిచేశానని ఎమ్మెల్యే శానంపూడిసైదిరెడ్డి అన్నారు.శుక్రవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆయన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. ఎన్నికల ఎప్పుడు మాత్రమే రాజకీయాలు ఆ తర్వాత రాజకీయాలు అవసరం లేదనే ఆలోచన దృక్పథం ఉన్న వ్యక్తిని తానన్నారు.అందుకే నియోజకవర్గం పరిధిలో అన్ని గ్రామాలలో రాజకీయాలకతీతంగా వివిధ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు చేపట్టానని తెలిపారు.నాలుగేండ్లకాలంలోనే 40 ఏండ్ల అభివృద్ధి సాధించిన పనులను వివరించారు.తాను చిన్న స్థాయి నుండి కష్టపడి పైకి వచ్చానని, తాను కాలేజీలో చదువుకుంటున్న సమయంలో ఒకేసారి ఫీజు కట్టలేక మూడుసార్లు కాలేజీ ఫీజు కట్టి చదువుకున్నానని తెలిపారు.ఈ ప్రాంతంలో పుట్టి పెరిగాను కాబట్టి ఈ ప్రాంత సమస్యలు తనకు చిన్నప్పటినుండి నుండి తెలుసని ఆ సమస్యలు పరిష్కారం కోసమే సీఎం కేసీఆర్ కేటీఆర్ సహకారంతో తన శక్తి వంచన లేకుండా కృషి చేశానన్నారు .నియోజకవర్గంలో 9,000 మందికి సీఎం రిలీఫ్ ఫండ్ కింద ఆర్థిక సహాయం ఇప్పించామన్నారు.హుజూర్‌నగర్ నియోజకవర్గ పరిధిలో 141 గ్రామపంచాయతీలో గాను 125 గ్రామపంచాయతీలు బీఆర్‌ఎస్ అభ్యర్థులను గెలిపించుకున్నట్టు తెలిపారు.రెండు మున్సిపాలిటీలు, అదేవిధంగా ఎంపీపీలు,జెడ్పీటీసీలు, ఎంపీటీసీలు అత్యధిక మెజార్టీతో బీఆర్‌ఎస్ నియోజకవర్గంలో ఉందన్నారు రాజకీయ పార్టీలలోనాయకులు వస్తుంటారు ..పోతుంటారు కానీ అభివృద్ధి శాశ్వతమన్నారు. నియోజకవర్గంలో ఆయకట్టు రైతుల ప్రయోజనార్థం రూ.2వేల కోట్ల నిధులతో కొత్త లిఫ్టులను ఏర్పాటు చేశామని తెలిపారు.అదేవిధంగా జాన్‌పహాడ్ ముత్యాల బ్రాంచ్ కెనాల్ ఎత్తిపోతల కాల్వకు లైనింగ్ పనులను కూడా చేపట్టామన్నారు.నియోజకవర్గ పరిధిలో 12 పాఠశాలలు, జూనియర్ కళాశాలను తీసుకొచ్చామని పేర్కొన్నారు.ఈఎస్‌ఐ హాస్పిటల్ ఏర్పాటు చేశామని, వంద పడకల ఆస్పత్రిలో డయాలసిస్ కేంద్రం ఏర్పాటు చేశామని, బస్తీ దవాఖానలను కూడా ఏర్పాటు చేశామన్నారు.బంజారాభవన్ ఏర్పాటు చేశామని, నూతన తండాలను గ్రామపంచాయతీగా మార్చామని తెలిపారు.శ్మశానవాటికలు, ఈద్గాలు ఏర్పాటు చేశామని, బైపాస్ రోడ్డు నిర్మాణానికి రూ.6 కోట్లు మంజూరు చేశామని తెలిపారు.రోడ్డు సౌకర్యం లేని గ్రామాలకు రోడ్లు వేశామన్నారు.మన ఊరు- మన బడి పథకం కింద రూ.16 కోట్లతో వివిధ పాఠశాలల్లో నూతన గదులను నిర్మించినట్టు తెలిపారు.నియోజకవర్గంలో అభివృద్ధి సంక్షేమం కోసం సుమారు రూ.10 వేల కోట్ల నిధులు తీసుకొచ్చామని చెప్పారు.మున్సిపాలిటీ పరిధిలో కొన్ని నిధులను పబ్లిక్ హెల్త్ డిపార్ట్మెంట్ ద్వారా పనులు చేపట్టి వేగవంతంగా పూర్తి చేశామన్నారు.తాను హైదరాబాద్‌కు పరిమితం కాలేదని ఇప్పటికే ఒక్కో గ్రామాన్ని పది సార్లు సందర్శించి అక్కడ సమస్యలు తెలుసుకొని వాటి పరిష్కారానికి కృషి చేశానన్నారు.కాంగ్రెస్ కార్యకర్తలపై తమ కేసులు పెట్టించామనే జరుగుతున్న ప్రచారంలో నిజం లేదన్నారు. ఉత్తమ్‌కు తనకు తన భార్యకు ఎమ్మెల్యే సీటు కావాలనే దానిపై ఉన్న శ్రద్ధ అభివృద్ధిపై లేదన్నారు.హుజూర్‌నగర్ పట్టణంలో విలేకర్లకు తాను ప్లాట్లు ఇప్పించినప్పటికీ కొంతమంది మరికొన్ని ప్లాట్లు ఆక్రమించుకొని అమ్ముకోవడం బాధ కలిగించిందన్నారు.నియోజకవర్గంలో తాను చేసిన అభివృద్ధి కార్యక్రమాలు తనకు శ్రీరామరక్ష అని, ప్రజలే తన బలం బలగం అన్నారు. రాబోయే ఎన్నికల్లో తాను గెలిచి తీరుతానన్నారు.ఈ సమావేశంలో బీఆర్‌ఎస్ పట్టణ అధ్యక్ష కార్యదర్శులు చిట్యాల అమర్‌నాథ్‌రెడ్డి, కేఎల్‌ఎన్.రెడ్డి, జేవీఆర్ తదితరులు పాల్గొన్నారు.



డిజిటల్ వాదేవీలపై ప్రత్యేకనిఘా

- రోజువారీ నివేదికలు అందించాలి
- కలెక్టర్, ఎన్నికల అధికారి ఎస్. వెంకట్రావ్

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్

శాసనసభ ఎన్నికల నేపథ్యంలో జిల్లాలో బ్యాంకింగ్ లావాదేవీలపై ప్రత్యేకనిఘా ఉంచామని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఎస్.వెంకట్రావ్ అన్నారు. శుక్రవారం కలెక్టరేట్‌లో (G2) లో ఏర్పాటు చేసిన బ్యాంక్ ట్రాన్‌జక్షన్ షన్స్ మానిటరింగ్ సెల్ (బ్యాంకు ట్రాన్సాక్షన్స్ మానిటరింగ్ సెల్)ను ప్రారంభించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల నేపథ్యంలో జిల్లాలో అన్ని బ్యాంకులు, డిజిటల్ లావాదేవీలపై జరుగుతున్న క్యాష్ మార్పిడిపై నియమించిన కమిటీ ప్రత్యేక నిఘా ఉంచి ఎప్పటికప్పుడు వివరాలను సేకరిస్తామని తెలిపారు.ఎన్నికలనిబంధనలు పాటిస్తూ రోజు వారి నగదుమార్పిడి వివరాల నివేదికలు అందించాలని కమిటీని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఎల్‌డీఎం బాపూజీ, కలెక్టరేట్ ఏఓ సుదర్శన్‌రెడ్డి, జిల్లా అధికారులు, బ్యాంక్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



అన్నిదానాల్లో కెల్లా అన్నదానం మిన్న

- డీఎస్పీ నాగభూషణం

నవతెలంగాణ-సూర్యాపేట

అన్ని దానాల కన్నా అన్నదానం ఎంతో మిన్న అని డీఎస్పీ నాగభూషణం అన్నారు.శుక్రవారం స్థానిక 19 వ వార్డు భగత్‌సింగ్‌నగర్‌లోని బ్రిలియంట్ గ్రామర్ స్కూల్ దగ్గర నిర్వహిస్తున్న దుర్గామాత నవరాత్రోత్సవాల్లో భాగంగా నిర్వహించిన అన్నదాన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు.భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించడమే కాకుండా అన్నదాన కార్యక్రమం నిర్వహించడం అభినందనీయమన్నారు. అందరూ భక్తిశ్రద్ధలతో దుర్గామాత ఉత్సవాలను నిర్వహించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో 19వ వార్డు కౌన్సిలర్ సుంకరి అరుణ రమేష్, కాలనీ వాసులు కోట గోపి,రమేష్, కొండయ్య, యాదగిరి,ఉత్సవ కమిటీ సభ్యులు కన్మంతరెడ్డి కవిత, తిరుపతమ్మ, సృజన,ఇందిర తదితరులు పాల్గొన్నారు.



ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

నవతెలంగాణ-హుజూర్‌నగర్

పట్టణంలో పీఏసీఎస్ ఆధ్వర్యంలో శుక్రవారం ధాన్యం కొనుగోలు కేంద్రం పీసీసీ హుజూర్‌నగర్ సెంటర్ సింగారం రోడ్డులో ప్రారంభించారు.ఈ సందర్భంగా పీఏసీఎస్ కార్యదర్శి పులిచింతల నరేందర్ రెడ్డి మాట్లాడుతూ ఏ గ్రేడ్ ధాన్యానికి క్వింటాల్‌కు రూ. 2203, కామన్ రకానికి క్వింటాల్‌కు రూ.2183 మద్దతు ధర ఉందన్నారు. రైతులు తమ ధాన్యాన్ని తేమశాతం 17కు పెంచకుండా ధాన్యాన్ని తూర్పారబట్టి కొనుగోలు కేంద్రానికి తీసుకొచ్చి మద్దతు ధర పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మెన్ ఎరగాని శ్రీనివాస్,డైరెక్టర్లు కంచర్ల మధుసూదన్‌రెడ్డి,దేవరం మల్లేశ్వరి, ఇందిరాల లక్ష్మీ, కందుల పద్మలచ్చిరామ్‌నాయక్, దుగ్గి బ్రహ్మం, కటారు శ్రీను, గోసుల శ్రీను, రాయల వెంకటేశ్వరు, రైతులు పులిచింతల అమృతారెడ్డి ,బొంత బ్రహ్మారెడ్డి, సంఘం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



ఎన్నికల నిబంధనలపై నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న ఎంపీడీఓ

నవతెలంగాణ-నూతనకల్

ఎన్నికల నిబంధన కోడ్ అమల్లోకొచ్చి వారంరోజులు గడుస్తున్నప్పటికీ జిల్లా ఉన్నతాధికారుల అధికారులు ఆదేశాలను నిర్లక్ష్యం చేస్తున్నారు.మండలంలో పలు గ్రామాలలో గోడలపై ఎన్నికల ప్రచారం నినాదాలు, ప్రచారాలను,రాతలను తుడిపివేయని ఎంపీడీవో ఇందిరా నిర్లక్ష్యానికి నిదర్శనమని వివిధ రాజకీయ నాయకులు,ప్రజలు ఆరోపిస్తున్నారు.అన్ని గ్రామలకు పంచాయతీ కార్యదర్శులు ఉన్నప్పటికీ జిల్లా అధికారుల ఆదేశాల నిర్లక్ష్యం చేస్తూ అన్ని పార్టీల గద్దెలు, స్థూపాలకు సైతం మూసివేయాలి,కానీ ప్రజాప్రతినిధుల, ఉన్నతాధికారుల అండతోనే నిర్లక్ష్యం వహిస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు.ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని మండలప్రజలు కోరుతున్నారు.

సంక్షేమ పథకాలే బీఆర్‌ఎస్‌ను గెలిపిస్తాయి

నవతెలంగాణ-నూతనకల్

గత ఎన్నికలలో ఇచ్చిన హామీలనే కాక ఇవ్వని హామీలనూ అమలుచేసిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కిందని, అమలు చేస్తున్న సంక్షేమ పథకాలే అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్‌ఎస్‌కు ఘన విజయం సాధిస్తాయని ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ అన్నారు.శుక్రవారం మండలపరిధిలోని మిర్యాలలో సర్పంచ్ ,పీఏసీఎస్ చైర్మెన్ కనకటి సునీతవెంకన్న ఆధ్వర్యంలో శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయంలో ప్రత్యేకపూజలు నిర్వహించారు. అలుగునూరు, లింగంపల్లిలలో ప్రచారాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో సీఎం కేసీఆర్ ఆసరా పింఛన్‌ను రూ.200 నుండి రూ.3000 వరకు పెంచిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కిందన్నారు.రైతుబంధు, రైతుబీమా, దళితబంధు, బీసీబంధు, గృహలక్ష్మి వంటి అనేక పథకాలను అమలు చేసి బంగారుతెలంగాణ కోసం కృషి చేస్తున్నామని తెలిపారు.గ్యారెంటీ పథకాలతో గ్యారెంటీ లేని కాంగ్రెస్‌ను నమ్మొద్దన్నారు.అభివృద్ధి చేసిన బీఆర్‌ఎస్‌కు ఓటేసి గెలిపించి కేసీఆర్‌ను సీఎంను చేయాల్సిన బాధ్యత మనందరిపైనా ఉందన్నారు.మరోసారి తనను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా రైతుబంధు కోఆర్డినేటర్ ఎస్‌ఏ.రజాక్, ఎంపీపీ భూరెడ్డి కళావతి,జెడ్పీటీసీ కందాల దామోదర్‌రెడ్డి,పీఏసీఎస్ చైర్మెన్ కనకటివెంకన్న, వైస్‌ఎంపీపీ జక్కి పరమేష్,బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు మున్నమల్లయ్యయాదవ్, ప్రధాన కార్యదర్శి బత్తుల సాయిలుగౌడ్, వివిధ గ్రామాల సర్పంచులు,కనకటి సునీత, గోరుగంటి ఉషా రామకిషన్‌రావు,పట్టేటి వినోదరాజు, ఎంపీటీసీలు మున్న లక్ష్మీమల్లయ్య, బీఆర్‌ఎస్ నాయకులు చూడి లింగారెడ్డి,పన్నాల సైదిరెడ్డి, పన్నాల మల్లారెడ్డి,గార్దుల లింగరాజు, చక్రధర్ తదితరులు పాల్గొన్నారు.





గాదరి కిశోర్‌కుమార్‌ను గెలిపించాలి

నవతెలంగాణ-తిరుమలగిరి

అసెంబ్లీ ఎన్నికల్లో తుంగతుర్తి నియోజకవర్గ బీఆర్‌ఎస్ అభ్యర్థి డా.గాదరి కిశోర్‌కుమార్‌ను భారీ మెజారిటీతో గెలిపించాలని మాజీ ఎంపీపీ కొమ్మినేని సతీష్‌కుమార్ కోరారు.శుక్రవారం మండలంలోని తొండ, మర్రికుంటతండా, చింతలకుంట తండా గ్రామపంచాయతీలలో శుక్రవారం బూత్ కమిటీ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 29వ తేదీన తిరుమలగిరి మండలకేంద్రంలో జరుగనున్న సీఎం కేసీఆర్ సభకు భారీగా తరలిరావాలని కోరారు.ఈ సమావేశంలో బీఆర్‌ఎస్ మండలఅధ్యక్షుడు సంకేపల్లి రఘునందన్‌రెడ్డి, ఎంపీపీ నెమరుగొమ్ముల స్నేహలత, తొండ సర్పంచ్ శాతవాహనరావు, మండలనాయకులు దూపటిరవి,వేణుగోపాల్‌రెడ్డి, బత్తులశ్రీను, తెడ్డు భాస్కర్,పొన్నం వెంకన్న, సిఖిందర్,బానోత్ రవి,రాములు నాయక్, మంగు,గోపాల్‌రెడ్డి, రామాంజనేయులు, యాకూబ్‌నాయక్,కో ఆప్షన్ సభ్యులు మౌలానా, చారి పాల్గొన్నారు.

ఎక్సైజ్ క్రైమ్‌ను అదుపు చేయాలి



- ప్రొహిబిషన్ ఎక్సైజ్ జిల్లా అధికారి అనిత
- విజయవాడ అడిషనల్ ఎస్పీ ప్రసాద్

నవతెలంగాణ-కోదాడరూరల్

ఎక్సైజ్ క్రైమ్‌ను అదుపు చేసి ఎన్నికలు శాంతియుత వాతావరణంలో సజావుగా కొనసాగేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని జిల్లా ప్రొహిబిషన్ ఎక్సైజ్ అధికారి కె అనిత, విజయవాడ అడిషనల్ ఎస్పీ కేవీఆర్‌కే.ప్రసాద్ అన్నారు.శుక్రవారం పట్టణంలోని గునుగుంట్ల అప్పయ్య ఫంక్షన్‌హాల్‌లో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల సరిహద్దు జిల్లాలైన సూర్యాపేట, ఎన్టీఆర్, పల్నాడు జిల్లాలకు చెందిన ఎక్సైజ్ అధికారుల ఆధ్వర్యంలో నిర్వహించిన ఉన్నతస్థాయి సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు.రాష్ట్ర సరిహద్దు జిల్లాల ఎక్సైజ్ అధికారులు పరస్పర సహకారంతో విధులు నిర్వహిస్తూ, నిఘాను పటిష్టపరిచి అవసరమైన ప్రదేశాలలో చెక్‌పోస్టులను ఏర్పాటు చేసి నిరంతర రహదారి తనిఖీలను , ఉమ్మడి దాడులను నిర్వహించి గంజాయి, నల్లబెల్లం, పటిక, నాటుసారాయి, ఇతర హానికర మత్తు పదార్థాలను అరికట్టాలని ఆదేశించారు.ఎక్సైజ్ క్రైమ్ నందు భాగస్వామ్యమైన పాత నేరస్తులను బైండోవర్ చేసి సమాచారాన్ని పరస్పరం పంచుకోవాలని నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ అసిస్టెంట్ కమిషనర్ ఏ.శంభుప్రసాద్,సుబ్బారావు, దుర్గాప్రసాద్, తిరుపతిరెడ్డి, వై.శ్రీనివాస్, జె.నాగార్జునరెడ్డి, వీకే వినయ్‌కుమార్, ఎస్.కొండారెడ్డి, ఎం.జయరావు, ఎస్సైలు సైదులు, పి.సత్యనారాయణ, పి.వెంకన్న, జి.పవన్, పి.దివ్య, కే .జగన్మోహన్‌రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.



కందుకూరి సోమయ్యను పరామర్శించిన పిడమర్తి రవి

నవతెలంగాణ-తిరుమలగిరి

తుంగతుర్తి నియోజకవర్గపరిధిలోని తిరుమలగిరి పట్టణంలో ఎన్‌ఎస్‌యూఐ సూర్యాపేట జిల్లా అధ్యక్షులు కందుకూరి అంబేద్కర్ తండ్రి కందుకూరి సోమయ్య (మాజీ సర్పంచ్) ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్నారు. విషయం తెలుసుకున్న ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మెన్ డాక్టర్ పిడమర్తి రవి శుక్రవారం కందుకూరి సోమయ్యను పరామర్శించి ఆరోగ్యస్థితిగతులను అడిగి తెలుసుకున్నారు.ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు తీసుకుంటూ ధైర్యంగా ఉండాలని భరోసా కల్పించారు.ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు చెడే మహేందర్, యూత్ కాంగ్రెస్ నాయకులు పేరాల నరేష్,మీసాల మహేష్ తదితరులు పాల్గొన్నారు.



చట్టపరమైన చర్యలు తీసుకుంటాం

- నల్లగొండ డివిజన్ వాణిజ్యపన్నుల జాయింట్ కమిషనర్ రాజకృష్ణ

నవతెలంగాణ-కోదాడరూరల్

ఎన్నికలలో పంపిణీ చేసే వస్తువులను తరలిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని నల్లగొండ డివిజన్ వాణిజ్యపన్నుల జాయింట్ కమిషనర్ రాజకృష్ణ అన్నారు. ఎన్నికల విధులలో భాగంగా వాణిజ్య పన్నుల శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం ఆంధ్రా-తెలంగాణ సరిహద్దు ప్రాంతం రామాపురం క్రాస్‌రోడ్ లో చేపడుతున్న తనిఖీలో భాగంగా సరైన పత్రాలు లేని ఎన్నికలలో ఉచితంగా పంచే అవకాశం ఉన్న వస్తువులను గుర్తించారు. శుక్రవారం రూ.31,64,243 రూపాయలు విలువగల రెడిమేడ్ దుస్తులు, 1,17,930 రూపాయలు విలువ గల టాయ్స్‌ని గుర్తించి సీజ్ చేసి సంబంధిత ఎన్నికల అధికారులకు అప్పగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి నల్గొండ జిల్లా వ్యాప్తంగా ఆంధ్రప్రదేశ్ తో సరిహద్దుగా గల ప్రాంతాలలో చెక్ పోస్టులు ఏర్పాటు చేసి వాణిజ్య పన్నుల శాఖ సిబ్బందిని ఏర్పాటు చేసి విస్తృతంగా తనిఖీలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు.సరైన పత్రాలు లేని వస్తువులను తరలించిన ఎన్నికలలో పంపిణీ చేసే వస్తువులను తరలించిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఈ తనిఖీలలో ఏసీటీఓలు షహీయోద్దీన్, బి.శ్రీను, సిబ్బంది పాల్గొన్నారు.


సర్వే నెంబర్ 817లో ఎకరం స్థలం ఎక్కడ?

- అమ్ముకున్న రియల్ ఎస్టేట్ వ్యాపారులు
- నిర్మాణాలకు పర్మిషన్ ఎక్కడిది
- చోద్యం చూస్తున్న అధికారులు

నవతెలంగాణ-సూర్యాపేట

పట్టణం నడిబొడ్డున జేజేనగర్ 29 వ వార్డులో గల సర్వే నెంబర్ 817 ప్రభుత్వ భూమిలో గల ఎకరం స్థలం అదృశ్యమైంది.రూ.కోట్ల విలువైన ప్రభుత్వ భూమి కబ్జా అనే ఆర్టికల్ శుక్రవారం 'నవతెలంగాణ' దినపత్రికలో వచ్చిన విషయం విధితమే.కాగా ఈ సర్వే నెంబర్‌లో చోటుచేసుకున్న పలు అక్రమాలు వెలుగులోకి వస్తున్నాయి.ఇందులో ప్రధానంగా 816,817,818 సర్వే నెంబర్లు ఉన్నాయి.వీటి వివరాలు కోరుతూ కట్ట శ్రీనివాస్ స్థానిక తహసీల్దార్ కార్యాలయానికి సమాచార హక్కు చట్టం-2005 కింద ఈ సంవత్సరం జనవరి 22 న దరఖాస్తు చేసుకున్నాడు. దీన్ని పరిశీలించిన తహసీల్దార్ దీనికి ప్రతిగా స్పందిస్తూ అందులోని వాటికి వివరాలను ఫిబ్రవరి నెలలో అందజేశారు. ఆ వివరాల ప్రకారం...సూర్యాపేట గ్రామ సేత్వార్ రికార్డు ప్రకారం 817 సర్వే నెంబర్ మాత్రమే ప్రభుత్వ భూమి అని 816,818 సర్వే నెంబర్లు చౌద ఇనాం భూములని పేర్కొన్నారు. ఇందులో భాగంగా దరఖాస్తుదారుడు కోరిన ప్రకారం 817 ప్రభుత్వ సర్వే నెంబర్‌లో ఒక ఎకరం 31 గుంటలు ఉందని, అదేవిధంగా 816లో ఒక ఎకరం 25 గుంటలు,818లో ఒక ఎకరం 23 గుంటలు ఉందని లిఖితపూర్వకంగా వివరాలు ఇచ్చారు.కాగా కార్యాలయ రికార్డుల ప్రకారం 817లోని ప్రభుత్వ భూమిలో ఉన్న ఒక ఎకరం 31 గుంటల స్థలంలో అంబేద్కర్ స్టడీ సర్కిల్ నిర్మాణం నిమిత్తం 0.18 గుంటలు కేటాయించగా కుమ్మరి సంఘం కమ్యూనిటీ హల్ హాస్టల్ భవనం నిర్మాణం 0.7 గుంటల స్థలాన్ని ఇవ్వడం జరిగిందని వివరించారు. తహసీల్దార్ ఇచ్చిన వివరాల ప్రకారం అయితే మొత్తంగా 25 గుంటల స్థలం అభివృద్ధి పనులకు కేటాయించిన మరి మిగిలిన ఒక ఎకరం 6 గుంటల స్థలం ఎక్కడికి పోయిందనేది తేలాల్సి ఉంది.పట్టణ నడిబొడ్డున ఎంతో కోట్లాది రూపాయల విలువ గల భూమిని యథేచ్ఛగా కబ్జా చేసుకొని నిర్మాణాలు చేస్తుంటే రెవెన్యూ, మున్సిపల్ అధికారులు ఏం చేస్తున్నారన్న అనుమానాలు తలెత్తుతున్నాయి. ప్రభుత్వ స్థలంలో ఏ ప్రతిపాదికన నిర్మాణం చేస్తున్నారు.మరి మున్సిపల్ టీపీఓ సెక్షన్ నిద్రావస్థలో ఉందా లేక చూసి చూడనట్టు వ్యవహరిస్తోందా అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.కాగా ఇటీవల కమిషనర్ ఈ నిర్మాణాలను కూల్చివేయించినప్పటికి పొలిటికల్ ఎంట్రీతో తిరిగి పది రోజుల్లో నే నిర్మాణాలు కొనసాగుతుండడం గమనార్హం. కాగా కబ్జాదారులు అధికారులను బెదిరించి మరి నిర్మాణాలు చేస్తున్నారని తెలిసింది. కండ్లు ఉండి చూడలేని కబోది లాగా రెవెన్యూ అధికారులు వ్యవహరిస్తున్నారు.ఇప్పటి కైనా జిల్లా స్థాయి అధికారులు ఈ కబ్జా పై స్పందించి 817 సర్వే నెంబర్‌లో మాయమైన ఒక ఎకరం 6 గుంటల స్థలాన్ని వెతాకాల్సిన అవసరం ఎంతైనా ఉంది.ఈ సర్వే నెంబర్ పై పూర్తి స్థాయిలో విచారణ చేయాలని ఆ ప్రాంత వాసులు కోరుతున్నారు.మరి సంబంధిత అధికారులు ఈ కబ్జా వ్యవహారంపై ఏ మేరకు స్పందిస్తారో వేచిచూడాలి.





కేటీఆర్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన జిట్టా



నవతెలంగాణ-భువనగిరి

తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు జిట్టా బాలకృష్ణారెడ్డి కాంగ్రెస్ నుండి బీఆర్ఎస్‌లో శుక్రవారం కేటీఆర్ సమక్షంలో చేరారు. నెల రోజుల క్రితం బీజేపీ నుండి కాంగ్రెస్‌లో చేరిన బాలకృష్ణారెడ్డి తిరిగి కేసీఆర్ చెంతకు చేరుకున్నారు. భువనగిరి శాసనసభ టికెట్ రాకపోవడంతో స్వతంత్ర అభ్యర్థిగా పోటీచేసి కొద్దిపాటి మెజార్టీతో ఓడిపోయారు. కాంగ్రెస్ పార్టీలో చేరారు. 2018లో భువనగిరి నియోజకవర్గంలో బీజెపి మద్దతు స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేశారు. గత ఎమ్మెల్సీ ఎన్నికలలో తమ పార్టీ తరపున అభ్యర్థిని నిలబెట్టారు. తను చేరడమే కాకుండా తన అనుచరులు బిఆర్ఎస్ లో చేరడం పట్ల ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి తో పాటు బిఆర్ఎస్ శ్రేణులు స్వాగతం పలికాయి.

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

3

యాదాద్రి భువనగిరి

శనివారం | అక్టోబర్ 21, 2023 | www.navatelangana.com

ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన డీసీఓ

నవతెలంగాణ-భూదాన్ పోచంపల్లి



రైతులు పండించిన పంటను మార్కెట్లో అమ్ముకొని ప్రభుత్వ మద్దతు ధరను పొందాలని యాదాద్రి భువనగిరి జిల్లా డిసిఓ శ్రీనివాసరావు అన్నారు శుక్రవారం పురపాలక కేంద్రంలోని డి సి ఓ శ్రీనివాసరావు తాసిల్దార్ వీరాభాయ్ ధాన్యంకేంద్రాలను ప్రారంభించి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు పండించిన పంటను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందన్నారు ఎవరు అధైర్య పడవద్దని సూచించారు మార్కెట్లో పోసిన ధాన్యాన్ని త్వరలోనే పూర్తిగా కొనుగోలు చేస్తామన్నారు రైతులు తాలు దుమ్ము లేకుండా మ్యాచర్ ఉన్న ధాన్యాన్ని సీరియల్ ప్రకారంగా కొనుగోలు చేస్తారని చెప్పారు ఈ కార్యక్రమంలో ఆర్ ఐ వెంకట్ రెడ్డి ఏవో ఎజాస్ అలీ ఖాన్ వెంకట్ రెడ్డి.పిఎసిఎస్ సి ఓ బాల్ రెడ్డి ఇబ్బంది రైతులు తదితరులు పాల్గొన్నారు.

కలెక్టర్లతో సమీక్షా సమావేశం

నవతెలంగాణ-భువనగిరి రూరల్



రాష్ట్ర ఎన్నికల సంఘం ప్రధాన కార్యాలయం నుండి రాష్ట్ర ఎన్నికల అడిషనల్ సెక్రెటరీ లోకేష్ కుమార్ ఉమ్మడి జిల్లాల కలెక్టర్లతో ఎన్నికల సిబ్బందికి విధుల కేటాయింపు, శిక్షణ తరగతులు అంశాలపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర శాసనసభ ఎన్నికల సందర్భంగా సిబ్బందికి విధులు, కేటాయించిన ప్రదేశాలు సూచించాలని, ప్రిసైడింగ్ ఆఫీసర్స్, అసిస్టెంట్ ప్రిసైడింగ్ ఆఫీసర్లకు మాస్టర్ ట్రైనర్లతో శిక్షణా తరగతులు నిర్వహించాలని, ఎన్నికల విధులకు సంబంధించి సిబ్బందిని అదనంగా సిద్ధంగా ఉంచుకోవాలని సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ హనుమంతు కె జెండగే, జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ ఏ.భాస్కరరావు, జిల్లా విద్యాశాఖ అధికారి నారాయణరెడ్డి, కలెక్టరేట్ పరిపాలన అధికారి జగన్ పాల్గొన్నారు.

యూనియన్ బ్యాంక్ నూతన బ్రాంచి ప్రారంభం

నవతెలంగాణ-యాదగిరిగుట్ట

యూనియన్ బ్యాంక్ యాదగిరిగుట్ట నూతన బ్రాంచ్ ను శుక్రవారం దేవస్థానం ఈవో ఎన్ గీతారెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ యాదగిరిగుట్ట పట్టణ ప్రజలకు స్థానిక భక్తులకు బ్రాంచ్ ద్వారా మెరుగైన సేవలు అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో యూనియన్ బ్యాంక్ చీఫ్ జనరల్ మేనేజర్ భాస్కరరావు,రీజినల్ హెడ్ పలుగుల సత్యం ,బ్రాంచ్ మేనేజర్ మాసాని నాగరాజు ,అసిస్టెంట్ మేనేజర్ మంగలిపల్లి సత్తయ్య, క్యాషియర్ లు కోరకొప్పుల సురేష్,పలుసాని ఇంద్రజ ,గోరెపాటి సురేష్ ,సిబ్బంది పరుశురాం ,లావణ్య తదితరులు పాల్గొన్నారు.

రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఈవీఎంల ర్యాండమైజేషన్

- కలెక్టర్ హనుమంతు కె జెండగే

నవతెలంగాణ-భువనగిరి రూరల్



రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో మొదటి విడుత ఈవీఎంల ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తయినట్లు జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ హనుమంతు కే జెండగే తెలిపారు. శుక్రవారం జిల్లా కలెక్టరేటులో ఎన్నికల సంఘం ఆదేశాల ప్రకారం అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో పూర్తి ఆన్లైన్ విధానం ద్వారా బ్యాలెట్ యూనిట్, కంట్రోల్ యూనిట్, వివి ప్యాట్స్ ల కేటాయింపు (ర్యాడామేషన్ ప్రక్రియ) పూర్తి అయ్యిందని ఆయన తెలిపారు. జిల్లాలోని రెండు నియోజకవర్గాలకు సంబంధించి ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్స్ (ఈవీఎం) బ్యాలెట్ యూనిట్స్, కంట్రోల్ యూనిట్స్, వివి ప్యాట్స్, కేటాయింపు ప్రక్రియ పూర్తి చేశామని తెలిపారు. మొదటి విడుత ర్యాండమైజేషన్ కార్యక్రమంలో 25 శాతం అధికంగా బ్యాలెట్ యూనిట్స్, కంట్రోల్ యూనిట్స్, వివిప్యాట్స్ కేటాయించడం జరిగిందని తెలిపారు. భువనగిరి నియోజక వర్గం సంబంధించి 257 పోలింగ్ కేంద్రాలకు 321 బ్యాలెట్ యూనిట్స్, 321 కంట్రోల్ యూనిట్స్, 359 వివిప్యాట్స్ కేటాయించడం జరిగిందని, అలేరు నియోజక వర్గానికి సంబంధించి 309 పోలింగ్ కేంద్రాలకు 386 బ్యాలెట్ యూనిట్స్, 386 కంట్రోల్ యూనిట్స్, 432 వివిప్యాట్స్ కేటాయించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలేరు రిటర్నింగ్ అధికారి (జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్) జి వీరారెడ్డి, జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ ఏ భాస్కరరావు, భువనగిరి రిటర్నింగ్ అధికారి అమరేందర్, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ నుండి కూర వెంకటేశ్వర్లు, సయ్యద్ ముల్తానిషా బహుజన సమాజ్ పార్టీ నుండి బట్టు రామచంద్రయ్య, భారత రాష్ట్ర సమితి పార్టీ నుండి నితీష్, ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ నాగేశ్వరా చారి, ఇడిఎం సాయికుమార్‌లు పాల్గొన్నారు.

ఎన్నికల నిర్వహణలో నోడల్ అధికారులు పూర్తి యాక్షన్ ప్లాన్ తో పని చేయాలి..

ఎన్నికల నిర్వహణలో నోడల్ అధికారులు పూర్తి యాక్షన్ ప్లానుతో పనిచేయాలని కలెక్టర్ జెండగే ఆదేశించారు. వివిధ టీముల నోడల్ అధికారులతో సమావేశమై దిశానిర్దేశం చేశారు. పోలింగ్ స్టేషన్లలో కావలసిన స్టేషనరీ మెటీరియల్ సిద్ధం చేసుకోవాలన్నారు. ఫేస్బుక్, ట్విట్టర్ ఇతర సోషల్ మీడియాపై పర్యవేక్షణ చేపట్టాలని, ఎలక్టోరల్ జాబితాల పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని, ఓటరు హెల్ప్ లైన్ రిజిష్టర్స్ సరిగా నిర్వహించాలని, ఫిర్యాదులు పెండింగులో వుండవద్దని, ప్రతి పోలింగ్ కేంద్రాలలో వీల్ చైర్స్, వాలంటీర్లను సిద్ధం చేసుకోవాలని, ఎన్నికల నిర్వహణలో వైద్య శిబిరాలు, పూర్తి స్టాక్ మందులతో, ఫస్ట్ ఎయిడ్ కిట్స్‌తో సిద్ధం కావాలని నోడల్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టరు జి వీరారెడ్డి, జిల్లా రెవిన్యూ అదనపు కలెక్టరు ఎ భాస్కరరావు, భువనగిరి ఆర్డిఓ అమరేందర్, ఎసిపిలు శివరాంరెడ్డి, వెంకటరెడ్డి, వివిధ విభాగాల నోడల్ అధికారులు పాల్గొన్నారు.

నాణ్యమైన ధాన్యం తీసుకురావాలి: అదనపు కలెక్టర్

నవతెలంగాణ-భువనగిరి రూరల్



యాదాద్రి భువనగిరి జిల్లాలోని రామన్నపేట మండల కేంద్రంలో శుక్రవారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ భాస్కరరావు ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధాన్యం కొనుగోళ్లు పకడ్బందీగా నిర్వహించాలని, రైతులకు సకాలంలో డబ్బులు జమ అయ్యేలా చర్యలు తీసుకోవాలని కొనుగోలు కేంద్రాల అధికారులకు సూచించారు. వ్యవసాయ విస్తరణాధికారులు ధాన్యం నాణ్యత, తేమ శాతంపై వివరించాలని, కేంద్రాలలో టెంట్, మంచినీటి వసతి, విద్యుత్, త్రాగునీటి సౌకర్యాలు తప్పకుండా ఉండాలని, సకాలంలో ధాన్యం లారీల ద్వారా మిల్లులకు తరలించాలని, రైతులకు సకాలంలో వారి ఖాతాలలో డబ్బు జమ అయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి నాగిరెడ్డి, సివిల్ సప్లయ్ డిఎం గోపీకృష్ణ, జిల్లా సరఫరాల అధికారి శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

శేఖర్‌రెడ్డిని అధిక మెజార్టీతో గెలిపించాలి

నవతెలంగాణ-భువనగిరిరూరల్



భువనగిరి మండలంలోని కేసారం, ముస్యాలపల్లి, చీమల కొండూరు, వడాయిగూడెం గ్రామాలలో బీఆర్ఎస్ పార్టీ సమావేశాలు నిర్వహించి భువనగిరి నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి పైన శేఖర్ రెడ్డిని గెలిపించాలని మండల పార్టీ అధ్యక్షులు జనగాం పాండు కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు జనగాం పాండు, సింగిల్ విండో మాజీ చైర్మన్ బల్గూరి మధుసూదన్ రెడ్డి, రైతుబంధు సమితి మండల కోఆర్డినేటర్ కంచి మల్లయ్య, బిఆర్ఎస్ మండల పార్టీ ప్రధాన కార్యదర్శి నీల ఓంప్రకాష్ గౌడ్, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ అబ్బ గాని వెంకట్ గౌడ్,బిఆర్ఎస్ నాయకులు జిలుగు సతీష్ పవన్, కంకల కిష్టయ్య, సర్పంచులు, ఎంపీటీసీలు,గ్రామశాఖల అధ్యక్షులు,నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

సునీత గెలుపొందాలంటూ మేడారంలో మొక్కులు

నవతెలంగాణ-ఆలేరు టౌన్

రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే, గొంగిడి సునీత మహేందర్ రెడ్డి 3వ సారి ఆలేరు ఎమ్మెల్యేగా అత్యధిక మెజారిటీతో గెలుపొంది, మంత్రి పదవి చేపట్టాలని కోరుతూ, మేడారం, సమ్మక్క సారలమ్మ లకు 70 కిలో బంగారం (బెల్లం) సమర్పించి, అమ్మ వార్లకు ఆలేరు మున్సిపాలిటీ టిఆర్ఎస్ ఆధ్వర్యంలో ములుగు జిల్లా మేడారంలో అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పార్టీ ఉపాధ్యక్షులు బీజని.బాలరాజు, ప్రధాన కార్యదర్శి, సరాబు సంతోష్, ఆర్గనైసింగ్ సెక్రెటరీ జిల్లా యువజన నాయకులు కూతాటి అంజన్ కుమార్, 1వ వార్డు అధ్యక్షుడు కటకం మల్లేష్, అంజాద్ పాల్గొన్నారు.

కాంగ్రెస్ అధికారంలోకి వస్తేనే బంగారు తెలంగాణ సాధ్యం

నవతెలంగాణ-యాదగిరిగుట్ట రూరల్



కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే బంగారు తెలంగాణ సాధ్యమని ఆలేరు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బీర్ల ఐలయ్య అన్నారు. గంధమల్లలో శుక్రవారం, బీర్ల ఐలయ్య సమక్షంలో బిఆర్ఎస్ పార్టీ నుంచి పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీలో చేరారు. బీర్ల ఐలయ్య కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఎండి యాకూబ్ అలీ ని యాదగిరిగుట్ట మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. పార్టీలో చేరిన వారు బిఆర్ఎస్ మాజీ వార్డ్ మెంబర్ వాకిటి లక్ష్మీనారాయణ, బిఆర్ఎస్ గ్రామ శాఖ మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎండి కబీర్, బిఆర్ఎస్ మండల నాయకులు సుంచు యాదగిరి, ఎండి మదర్ షా, ఎమ్మ రమేష్, ఎండి హుస్సేన్, ఎండి నజీర్, ఎస్.కె గుంశల్, వాకిటి పెద్ద మైసయ్య వాకిటి మహేష్, వాకిటి చిన్న మైసయ్య, ఎండి షాదుల్లా, ఎండి బాబు షరీఫ్, ఎస్కే శాదుల్ల, ఎస్.కె పాషా, ఎస్కే మౌలానా, ఎండి గోరుమియా, ఎండి బాబు, ఎండి హైదర్, ఎండి జమీర్, ఎండి చాన్ పాషా, ఎండి కరీం, ఎస్.కె చోటేమియా, ఎండి గౌస్ అలీ, ఎండి బాల కరీం, ఎస్ కే సైదులు, ఎస్ కే సాజిద్, ఎస్కే షరీఫ్ ఉన్నారు.

ఆరు గ్యారెంటీలతో కాంగ్రెస్‌కు అధికారం ఖాయం

నవతెలంగాణ-యాదగిరిగుట్ట

కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారెంటీలతో తెలంగాణలో అధికారం సాధించడం ఖాయమని కాంగ్రెస్ ఆలేర్ నియోజక వర్గం అభ్యర్థి బీర్ల ఐలయ్య సతీమణి బీర్ల అనిత అన్నారు. శుక్రవారం పట్టణం లోని నాలుగవ వార్డులో కాంగ్రెస్ గ్యారంటీలను ప్రజలకు వివరిస్తూ ప్రచారం నిర్వహించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు గుండ్లపల్లి వాణి భరత్ గౌడ్, ముఖ్యర్ల మల్లేష్, నాయకులు ములుగు శ్రీరాములు, కాటబత్తిని ఆంజనేయులు, బాల్ రెడ్డి, బారిగే రామచందర్, ఆకుల గణేష్, మహమ్మద్ సలాం ,గుండు నరసింహ, గుడ్ల నరేష్, ములుగు నరసింహ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రంలో బీఆర్ఎస్‌కు వ్యాలిడిటీ అయిపోయింది

- మాజీ శాసనసభ్యులు వేముల వీరేశం

నవతెలంగాణ-రామన్నపేట



రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీకి వ్యాలిడిటీ అయిపోయిందని ఆ పార్టీని, కేసీఆర్‌ను నమ్మే పరిస్థితి రాష్ట్రంలో లేదని మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు అడెం సంజీవరెడ్డి విమర్శించారు. శక్రవారం స్థానిక జేపీ ఫంక్షన్‌హాల్‌లో ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్టీ మండల ముఖ్య కార్యకర్తల సమావేశంలో వారు మాట్లాడారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీలోకి మండలంలోని వెల్లంకి గ్రామ ఎంపీటీసీ-2 తిమ్మపురం మహేందర్ రెడ్డి, రామన్నపేట పట్టణ బిఆర్ఎస్ పార్టీ మాజీ అధ్యక్షులు రామిణి రమేష్, పల్లివాడ గ్రామ సర్పంచ్ కడమంచి సంధ్య స్వామి, వెల్లంకి బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు ఎడ్ల సురేందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ నకిరేకంటి స్వప్న రవీందర్, నాయకులు తూటి మురళి, బొడ్డు శంకరయ్య తో పాటు సుమారు 300 మంది కార్యకర్తలు, మండలంలోని సర్నెని గూడెం బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు నర్ర నరసింహ, 10వ వార్డ్ సభ్యులు రూపాని మల్లయ్య, గ్రామానికి చెందిన 150 మంది కార్యకర్తలు నకిరేకల్ మాజీ శాసనసభ్యులు వేముల వీరేశం సమక్షంలో కాంగ్రెస్ పార్టీ లో చేరారు. మరింత దగ్గర కావడానికి కార్యకర్తలందరూ ఇంటింటికి వెళ్లి విస్తృతంగా ప్రచారం చేయాలని వారు సూచించారు. సోనియా గాంధీ 6 గ్యారంటీలను నమ్ముతున్నట్లుగా బిఆర్ఎస్ పార్టీ, కెసిఆర్ ఇస్తున్న హామీలను ప్రజలు విశ్వసించటం లేదని వారు ఆరోపించారు. ప్రజలు మార్పు కోరుకుంటున్నారని, రానున్నది కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వమేనని వారు తెలిపారు. ఈ సమావేశంలో టీపీసీసీ అధికార ప్రతినిధి మేడి రవిచంద్ర, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సిరిగిరెడ్డి మల్లారెడ్డి, సీనియర్ న్యాయవాదులు జినుకర ప్రభాకర్, పున్న రమేష్, మాజీ మండల అధ్యక్షుడు గంగుల వెంకట రాజా రెడ్డి, ఎండి జమీరుద్దీన్, పోలు వెంకట్ రెడ్డి, దొమ్మాటి మల్లారెడ్డి, బండమీది స్వామి, పున్న నరసింహ, సంగిశెట్టి సుదర్శన్, జెల్లా వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ ఉద్యమకారులకు బీఆర్ఎస్‌లో అవమానాలు

- కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బీర్ల ఐలయ్య



నవతెలంగాణ-ఆలేరు టౌను

తెలంగాణ ఉద్యమకారులకు బిఆర్ఎస్ పార్టీలో అవమానాలు జరిగాయని టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శినియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బీర్ల ఐలయ్య అన్నారు. ఆలేరు నియోజకవర్గ కేంద్రంలో శుక్రవారం ఆలేరు పురపాలక సంఘంలోని బిజెపి వార్డు కౌన్సిలర్ సంగు భూపతి స్వతంత్ర వార్డు కౌన్సిలర్ గుత్త శమంత రెడ్డి, ముదిగొండ. శ్రీకాంతు, మన్నే సంతోష్, తమ అనుచరులతో కలిసి ఐలయ్య సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి పార్టీ కండువాలు కప్పి స్వాగతం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలేరు నియోజకవర్గం లోని పలు పార్టీలకు చెందిన కార్యకర్తలు, తెలంగాణ ఉద్యమ నాయకులు, కార్యకర్తలు ఆయా పార్టీలకు రాజీనామా చేసి , కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు సూత్రాల హామీలకు ఆకర్షితులై పార్టీలో చేరుతున్నారని చెప్పారు. బిఆర్ఎస్ పార్టీలో నియంతృత్వ పోకడ పెరిగింది అన్నారు. సునీతా మహేందర్ రెడ్డికి అడుగులకు మడుగులొత్తే వారే బిఆర్ఎస్ లో ఉన్నారన్నారు. ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కాలే. సుమలత అంజయ్య ఆధ్వర్యంలో రాజపేటలో గురువారం సుమారు 1000 మంది కాంగ్రెస్ పార్టీలో చేరారని పేర్కొన్నారు . ఆలేరు , బొమ్మలరామారం, గుండాల, మోటకొండూరు, ఆత్మకూరు, రాజాపేట, యాదగిరిగుట్ట, మోట కొండూరు ,తుర్కపల్లి, మండలాలలో చేరికల పర్వం కొనసాగుతూనే ఉంది అన్నారు. తెలంగాణ ఉద్యమకారులు, ప్రజల పుణ్యాన , పదవి, డబ్బు రాగానే అహంకారం నెత్తికెక్కిందన్నారు. రానున్న ఎన్నికల్లో ప్రజలు తగిన బుద్ధి చెప్తారన్నారు. నియోజకవర్గంలో అభివృద్ధి ఉంటూ పడిందని, ఆలేరు మున్సిపాలిటీగా, ఏర్పడినప్పటికీ ,అభివృద్ధిలో ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్న చందాన ఉందన్నారు. ఆలేరు పట్టణం పాత బస్తీని తలపిస్తుంది అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా మహిళా అధ్యక్షురాలు నీలం. పద్మ వెంకటస్వామి, ఎంపీపీ గంధ మల్ల. అశోక్, మండల, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, కొండరాజు. వెంకటేశ్వరరాజు, ఎంఎ. ఎజాజ్,వర్కింగ్ ప్రెసిడెంట్ సిరిగిరి. విద్యాసాగర్,పట్టణ పాము. అనిత, ఎ .లత, దుసరి ఆంజనేయులు, దుసరి మురళీధర్, కుల.నరసింహులు, పోరల్ల. సతీష్,అదృష్ట రావు, శేషగిరిరావు,గనగాని వెంకటేష్, బెదరకోట రమేష్, బీజన భాస్కర్, మల్లెల శ్రీకాంత్ ఎగ్గిడి శ్రీశైలం, ఎగిడి యాదగిరి, ఎగిడి మల్లయ్య, కలకుంట్ల లోకేష్, పరే రమేష్, ఎండి బాబా మహిళలు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

గీతకార్మికులు సమరశీల పోరాటాలు చేయాలి

నవతెలంగాణ-భువనగిరి

గీతకార్మికులు తమ హక్కుల సాధనకు సమరశీల పోరాటాలు చేయాలని గీతాపనివారాల సంఘం రాష్ట్ర కార్యదర్శి బోలగాని సత్యనారాయణ అన్నారు. శుక్రవారం అఖిలభారత గీతా పనివారాల సంఘం 66వ వ్యవస్థాపక దినోత్సవాన్ని జిల్లా కేంద్రంలో చాపల అంజయ్య అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బోలగాని సత్యనారాయణ మాట్లాడుతూ.. చెట్టుమీద నుండి గీతకార్మికుడు పడి మరణించినట్లయితే అతనికి రూ.10 లక్షల ఎక్స్గ్రేషియా చెల్లించాలని, పెన్షన్ రూ.5000 ఇవ్వాలని, మెడికల్ బోర్డును రద్దుపరిచి పాత పద్ధతిని అమలుపరచాలన్నారు. ప్రతి సొసైటీకి ఐదు ఎకరాల ఉన్న భూమిని పది ఎకరాలకు పెంచాలని గీతా కార్మికులకు మోపెడ్ వెహికల్ మోటార్స్ ను ఇవ్వాలని కార్మికులకు సేఫ్టీమోకులు ఇవ్వాలని, ప్రతి జిల్లాలో నీరా పరిశ్రమను నెలకొల్పాలని వైన్ షాపు టెండర్లలో 50శాతం సొసైటీలకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పబు యాదగిరి, జిల్లా వర్కింగ్ అధ్యక్షులు గాజుల యాదగిరి, జిల్లా ఉపాధ్యక్షులు బాలగాని సత్యనారాయణ జిల్లా సహాయ కార్యదర్శి కళ్లెం కృష్ణ, జిల్లా నాయకులు గుండు వెంకటేష్, బత్తిని లింగయ్య, మండల కన్వీనర్ పుట్ట రమేష్ పాల్గొన్నారు.

ఆయిల్‌ఫామ్ సాగుపై రైతులకు అవగాహన

నవతెలంగాణ-ఆలేరుటౌన్



వరి ధాన్యం, పత్తి కొనుగోలు మరియు ఆయిల్పాం సాగుపై శుక్రవారం రైతులకు ఆలేరు మండలంలోని రాఘవాపురం కొలనుపాక గ్రామాలలో ఏఈఓ శివకుమార్ అవగాహన కల్పించి మాట్లాడారు. ఈ సీజన్ నుండి వరి ధాన్యం, పత్తి కొనుగోలు ప్రక్రియ పూర్తిగా ఆధార్ ప్రామాణికంతో (బయోమెట్రిక్ విధానం ద్వారా) ఉంటుందని వివరించారు. రైతులు తప్పకుండా కొనుగోలు కేంద్రానికి రావాల్సి ఉంటుందని చెప్పారు. రైతు ఆధార్ కార్డ్ బ్యాంక్ అకౌంట్, ఫోన్ నంబర్‌కి అనుసంధానం అయి ఉండాలని, ఆధార్‌లో వేలిముద్రలు పడని రైతులు దగ్గరలోని ఆధార్ సేవా కేంద్రంలో, పోస్టాఫీసులో సమీకరించుకోవాలని పేర్కొన్నారు. ఆధార్ కార్డ్‌ను మొబైల్ నంబర్, మరియు బ్యాంక్ అకౌంట్‌కి లింక్ చేసుకోవాలని సూచించారు. అలాగే ఆయిల్ పామ్ పంటకు అందించే ప్రభుత్వము ఇస్తున్న ప్రోత్సాహకాల గురించి వివరించారు. ఇప్పటికే కొలనుపాకలో 65 ఎకరాలలో రైతులు ఆయిల్ పామ్ సాగు చేస్తున్నారని, ఆసక్తి గల రైతులు సాగు చేయడానికి దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతులు ఉప్పలయ్య, రాములు, అంజయ్య అశోక్, మహేశ్వర్, సంతోష్, మల్లేష్, రాజబాబు, కార్తీక్, ప్రదీప్, రమేష్, బిక్షపతి, పాపయ్య తదితరులు పాల్గొన్నారు.

అన్నదానం

నవతెలంగాణ-చౌటుప్పల్



చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని గాంధీపార్కు ఆవరణలో ప్రతిష్టించిన దుర్గాదేవి మండపం ప్రాంగణంలో డాక్టర్ మూల శ్వేత ప్రియాంక-సుధీర్ దంపతుల ఆధ్వర్యంలో శుక్రవారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్‌ఛైర్మన్ బత్తుల శ్రీశైలంగౌడ్, కౌన్సిలర్లు తాడూరి శిరీషపరమేశ్, బొడిగె అరుణబాలకృష్ణగౌడ్, దుర్గమాత కమిటీ అధ్యక్షులు ముత్యాల హనుమంతురెడ్డి, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు ముత్యాల ప్రభాకర్‌రెడ్డి, నాయకులు గుజ్జుల సురేందర్‌రెడ్డి, అనమోని గోవిందరాజు, అయ్యాడపు ప్రతాప్‌రెడ్డి, ఢిల్లీ శంకర్‌రెడ్డి, మునుకుంట్ల సత్యనారాయణగౌడ్, దుర్గమాత కమిటీ సభ్యులు రవ్వ విజయ్‌కుమార్, సందగల్ల నాగరాజుగౌడ్, తొర్పునూరి పరమేశ్‌గౌడ్, బాలగోని గణేశ్‌గౌడ్, జక్కర్తి శేఖర్ పాల్గొన్నారు.

చిన్నారులను ఆశీర్వదించిన అల్లం నారాయణ

నవతెలంగాణ-ఆలేరు టౌన్



ఆలేరు పట్టణ కేంద్రంలో శుక్రవారం లక్ష్మి గార్డెన్స్ లో టంగుటూరు ఎంపిటిసి జుకంటి.అనురాధ అనిల్ దంపతుల కుమారులు జూకంటి. యశ్వంత్, వరుణ్ తేజ ల దోతీ ఫంక్షన్ కు మీడియా, అకాడమీ చైర్మన్, అల్లం. నారాయణ, రాష్ట్ర కార్యదర్శి మారుతి సాగర్, సత్య కవిత, హాజరై చిన్నారులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పోరెడ్డి. శ్రీనివాస్, పాలక సంఘం చైర్మన్ వస్పరి శంకరయ్య, మోట కొండూరు వైస్ ఎంపీపీ ఇల్లెందుల మల్లేశం, జూకంటి ఉప్పలయ్య, గుండు మహేందర్, ఆరె భాను, పాపకారి. మాధవ రెడ్డి, ఉపేంద్ర చారి, చింతకింది. కృష్ణ, గంగదారి శ్రావణ్ కుమార్, గుండు. మధు,ఆరే.సాయి కుమార్,శానుర్ బాబా,ముల్లెక్కిల రవి, జూల. శ్రీధర్, దడిగే రమేష్, ఉమా శంకర్, బీస కృష్ణంరాజు, జూకంటి బీరప్ప, సిరిగిరి సాగర్, కూళ్ళ సిద్దులు, కోరుటూరి ఉపేందర్, దూడల సాగర్, చింతకింది వెంకటేష్ పాల్గొన్నారు.

ఎల్ఐసీ కార్యాలయంలో దసరా ఉత్సవాలు

నవతెలంగాణ-భువనగిరి రూరల్

భువనగిరి ఎల్ఐసీ భువనగిరి బ్రాంచ్ మేనేజర్ బైరి సత్తయ్య ఆధ్వర్యంలో శుక్రవారం దసరా పూజను ఎల్ ఐ సి ఉద్యోగులు, ఏజెంట్ల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బ్రాంచ్ మేనేజర్ మాట్లాడుతూ దసరా పండుగ మన తెలంగాణ రాష్ట్రంలో ప్రత్యేకమైన పండుగ అని ముఖ్యంగా నవరాత్రులు దేవి ఉత్సవాలు నిర్వహించడం మహిళలు బతుకమ్మలు ఆడి ఆనందోత్సాహాలతో జరుపుకునే గొప్ప పండుగ అని అన్నారు .అనంతరం మహిళ ఉద్యోగులు బ్రాంచ్ ఆవరణలో సంతోషంగా బతుకమ్మ ఆడుతూ ఆడారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ నాగేశ్వర్ ఉద్యోగుల సంగం అధ్యక్షులు వెంకటేశం శంకర్ తుమ్మేటి వెంకటేష్, ఏ ఓ లలిత సుందరి, ఏజెంట్ బొక్క రాంబాయ్ పాల్గొన్నారు.

కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్‌గా శివకుమార్

నవతెలంగాణ-భువనగిరి రూరల్

కాంగ్రెస్ పార్టీ భువనగిరి మండల వర్కింగ్ ప్రెసిడెంట్‌గా సిరికొండ శివకుమార్‌ను నియమిస్తూ శక్రవారం ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు సంజీవరెడ్డి నియామక పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా శివకుమార్ మాట్లాడుతూ తన నియమకానికి సహకరించిన భువనగిరి ఎంపి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, భువనగిరి నియోజకవర్గం ఇంచార్జ్ పంజాల రామాంజనేయ గౌడ్, పీసీసీ ప్రధాన కార్యదర్శి పోత్నక్ ప్రమోద్ కుమార్, పిఎసిఎస్ చైర్మన్ మందడి లక్ష్మి నరసింహ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎలిమినేటి కృష్ణారెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.


ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

నవతెలంగాణ-వలిగొండ రూరల్

మండలంలోని వివిధ గ్రామాలలో రైతులు పండించిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సంగెం, వర్కట్ పల్లి, గోకారం, జాలుకాలువ, నెమలికాలువ, బూర్లగడ్డ, నాగారం, లింగారాజుపల్లి, నాతాళ్ళగూడెం, అక్కంపల్లి, మందాపురం, రేడ్లరేపాక, వెలువర్తి, లోతుకుంట, నర్సాయిగూడెం, యం తుర్కపల్లి వేములకోండ, దుప్పల్లి, నర్సాపురం గ్రామాలలో ఐకెపి ఆధ్వర్యంలో మహిళా సంఘాల అధ్యక్షురాలు ప్రారంభించారు. ఈ సందర్భంగా రైతులతో మాట్లాడుతూ నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తరలించి ప్రభుత్వ మద్దతు ధర పొందాలని, మధ్య దళారీలను ఆశ్రయించి రైతులు నష్టపోవద్దని అన్నారు.

'మా నాన్నను ఆశీర్వదించండి'

నవతెలంగాణ-భువనగిరి



భువనగిరి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డిని పట్టణ ప్రజలు ఆశీర్వదించాలంటూ అతని కూతురు పైళ్ళ మాన్విత రెడ్డి విజ్ఞప్తి చేశారు. శుక్రవారం పట్టణంలోని అర్బన్ కాలనీ శ్రీరామ్ నగర్ కాలనీలో ప్రచారం నిర్వహించి మాట్లాడారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఎనబోయిన ఆంజనేయులు, స్థానిక కౌన్సిలర్ చెన్న స్వాతి, మహేష్ పట్టణ పార్టీ అధ్యక్షులు ఏవి కిరణ్ కుమార్ నాయకులు గాదె శ్రీనివాస్, ప్రధానకార్యదర్శి రచ్చ శ్రీనివాస్ రెడ్డి, రాచమల్ల రమేష్, గోమారి సుధాకర్ రెడ్డి, పెంట నితీష్, నాగారం సూరజ్, నాకోటి నగేష్, ఇండ్ల శ్రీను, మోత్కుపల్లి శివ, అజయ్, బచ్చు శ్రవణ్, రాజేష్, పాల్గొన్నారు.

శ్రీ చైతన్య జూనియర్ కళాశాలలో స్వాగత వేడుకలు

నవతెలంగాణ-భువనగిరి

భువనగిరి పట్టణంలోని శ్రీ చైతన్య జూనియర్ కళాశాలలో ఫ్రెషర్ డే వేడుకలు వైయస్సార్ గార్డెన్‌లో శుక్రవారం ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా చైర్మన్ గడ్డం శ్రీనివాస్ కరస్పాండెంట్ దరిపల్లి ప్రవీణ్ కుమార్ వైస్ చైర్మన్ మచ్చ సోమేశ్వరరావు, డైరెక్టర్స్ కొండల్ రెడ్డి, శ్రీధర్ మరియు వాత్సల్య గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్ చైర్మన్ దరిపల్లి నవీన్ కుమార్ ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు. కళాశాల చైర్మన్ గడ్డం శ్రీనివాస్ మాట్లాడుతూ మీ బంగారు భవిష్యత్తుకు మా కళాశాల మంచి వేదిక అని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపక బృందం సంతోష్, పరుశురాం రామ్, మురళి, మహేందర్, సదానంద్, శ్రావణి, ప్రియాంక, దీపిక, అంజయ్య, శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ఉద్యోగిపై వేటు

తెలంగాణ-భూదాన్ పోచంపల్లి

పోచంపల్లి మండలం జూలూరు గ్రామంలో గ్రామ సంఘ వీఓఏగా పని చేస్తున్న కేతం స్వరూపను తన భర్త పోచయ్య ప్రస్తుతం జరుగుతున్న ఎన్నికలలో రాజకీయ పార్టీ ప్రచార కార్యక్రమాలలో పాల్గొన్నదనే ఆరోపణ వచ్చినందున జిల్లా కలెక్టరు ఆదేశాల మేరకు నిర్వహించిన విచారణలో నిరూపితమైనందున ఎన్నికల నియమావళి ప్రకారము, జీఓ నెం.58 ప్రకారం చట్ట విరుద్ధం అయినందున శుక్రవారం స్వరూపను గ్రామ సంఘం తీర్మాణం చేసి విధుల నుండి తొలగించడం జరిగిందని జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి నాగిరెడ్డి నేడొక ప్రకటనలో తెలిపారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ రీజియన్
శనివారం | అక్టోబర్ 21,2023 | www.navatelangana.com

ఆరబెట్టిన ధాన్యాన్ని తీసుకురావాలి

నవతెలంగాణ-మోతె

బాగా ఆరబెట్టిన వరిధాన్యాన్ని రైతులకు కొనుగోలుకేంద్రానికి తీసుకురావాలని తహసీల్దార్ ఎన్‌టీ.ప్రకాశ్‌రావు కోరారు.శుక్రవారం పీఏసీఎస్ సిరికొండ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కొనుగోలుకేంద్రాన్ని మండలపరిధిలోని రాఘవపురం ఎక్స్‌రోడ్డు గ్రామ సమీపంలోని శ్రీరాంసాగర్ కాల్వ పక్కన ప్రారంభించి మాట్లాడారు. రైతులు తమ తమ ఆధార్ కార్డులు, ఖాతా పాస్ పుస్తకాలు అధికారులకు అందివ్వాలని కోరారు. ఏ గ్రేడ్ వరిధాన్యానికి రూ.2203, బీగ్రేడ్‌కు రూ.2180 చెల్లిస్తున్నట్టు తెలిపారు.ఈ కార్యక్రమంలో బ్యాంకు సీఈవో బాణాల అనంతరెడ్డి ,బ్యాంకు సిబ్బంది శ్రీను,మధు పాల్గొన్నారు.

కాంట్రాక్టు విధానాన్ని రద్దు చేయాలి

నవతెలంగాణ-హుజూర్‌నగర్‌టౌన్

రైస్‌మిల్లర్స్ యాజమాన్యం కాంట్రాక్టు విధానాన్ని రద్దు చేయాలని ఐఎన్టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎరగాని నాగన్నగౌడ్ డిమాండ్ చేశారు.శుక్రవారం స్థానికంగా జరిగిన రైస్‌మిల్ డ్రైవర్స్ ఐక్యకార్మిక సంఘాల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు.మిల్లర్స్ యాజమాన్యం కార్మికుల సంక్షేమానికి చేయూతనందించాలన్నారు.8 గంటల పనివిధానాన్ని కొనసాగించాలని కోరారు.ప్రతిరెండేండ్లకోసారి కార్మికులతో నూతన ఒప్పందఅగ్రిమెంట్ చేసుకోవాలన్నారు. పెరిగినధరలను బట్టి కార్మికులకు వేతనాలు అందజేయాలని సూచించారు.కార్మికుల సంక్షేమాన్ని విస్మరిస్తే సమ్మెకు సిద్ధమవుతామని హెచ్చరించారు.ఈ సమావేశంలో బీఆర్‌ఎస్‌కేవీ, సీఐటీయూ, ఐఎన్‌టీయూసీ యూనియన్ నాయకులు పచ్చిపాలఉపేందర్, శీలం శ్రీను, పల్లె వెంకటరెడ్డి,బెల్లంకొండ గురవయ్య, చింతకాయల మల్లయ్య, చింతకాయల రాము, జానయ్య తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ సాయుధపోరాట విరమణ

- పోరాటాన్ని విరమిస్తున్నట్టు రేడియో ద్వారా ప్రకటన
- అయినా కమ్యూనిస్టులపై నిషేధం ఎత్తివేయని ప్రభుత్వం
- వినోబా బావే ఆధ్వర్యంలో భూదాన యజ్ఞం
- సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు పెన్నా అనంతరామశర్మ

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

1948 సెప్టెంబర్ 17న నెహ్రూ సైన్యం నిజాం రాష్ట్రంలోకి వచ్చి హైదరాబాద్‌ను స్వాధీనం చేసుకుంది. సర్దార్ వల్లభాయ్ పటేల్ ముందు నిజాం లొంగి పోయాడు. నిజాం ను రాజ్యాధికారిగా ఉంచుతూ జెఎన్. చౌదరి మిలిటరీ కమాండర్ ను కార్యనిర్వహకుడిగా నియమించాడు. జెఎన్.చౌదరి ఒకవైపు కమ్యూనిస్టులను అణిచేందుకు, ఇంకోవైపు నైజాం మత సంబంధమైన వారిని దాడి చేయడం మొదలైంది. మిలటరీ సహాయంతోటి గ్రామాల్లోకి భూస్వాములు తిరిగి ప్రవేశించి ఆ భూములను స్వాధీనం చేసుకోవడం మొదలుపెట్టారు. ఇందులో కొందరు ఈ భూములు తమవి కావు కనుక వదిలివేశారు. భూస్వాములు గ్రామాల్లో ఉన్నపార్టీ అభిమానులను మిలిటరీకి అప్పగించే పనిలో ముఖ్యపాత్ర వహించేవారు. గ్రామంలో మధ్యతరగతి రైతాంగం వేరుశనగ, పొగాకుపంటలు పండటం ద్వారా ఆర్థికంగా బలపడ్డారు. వారికి భూములు కొనాలంటే కష్టంగా ఉంది. పైగా కమ్యూనిస్టులు ఉంటే భూములు పేదలకు పంచుతారు తప్ప తమకు రాదని ఒక అవగాహనతో కమ్యూనిస్టులను గ్రామాల్లోకి రాకుండాచేసే ప్రయత్నం మొదలైంది. దీనితో దళాలు ఆత్మరక్షణలో పడ్డాయి.

పార్టీలో పోరాట విరమణ చేయాలని ఒకరు, సాయుధ పోరాటం సాగించాలనే డిమాండ్ ను మరికొందరు తెర మీదకు తెచ్చారు. ఈ సందర్భంగా పార్టీలో ముఖ్య నాయకులు తెలంగాణ నగ్న సత్యాలు అనే కరపత్రం విడుదల చేశారు. ఇది కొంత గందరగోళం సృష్టించింది. దీంతో పార్టీలో చర్చ మొదలైంది. దళాలు ఆత్మరక్షణ కోసం నల్లమల్ల అడవులలోకి, ములుగు, ఆసిఫాబాద్ వైపు కొందరు వెళ్లడం జరిగింది. దీంతో పోరాటం ఆపాల వద్ద అనే చర్చ తీవ్రతరమైంది. అప్పుడు కొందరు పెద్దల సలహా తీసుకోవాలని నిర్ణయించారు. దానిలో ఎస్‌ఏ డాంగే, బసవ పున్నయ్య, ఈఎంఎస్ లంబోద్రి పాద్, సంద్ర రాజేశ్వరరావు వీరు నలుగురు స్టాలిన్ దగ్గరికి వెళ్లి చర్చలు జరిపినట్లుసమాచారం.వారు తిరిగి వచ్చి కిషన్ డాక్యుమెంట్ పేరా



పార్టీ సభ్యులకు పంపారు. చాలామంది పోరాట విరమణ కావాలా వద్దా అని చర్చ జరిగింది. కేంద్ర కమిటీ మెజార్టీ సభ్యులు విరమించాలని నిర్ణయించారు. దాంతో పోరాట విరమణకు సిద్ధమయ్యారు. ఇంకో పక్క భారత ప్రభుత్వం రాజ్యాంగ ఆమోదం పొంది రాజ్యాంగాన్ని అమల్లోకి తెచ్చింది. సార్వత్రిక ఎన్నికలు ప్రకటించే పరిస్థితి వచ్చింది. పార్టీలో కొందరు ముఖ్యులు ప్రపంచ ప్రఖ్యాతి పొందిన పోరాటం నిర్వహించారు. దీన్ని ప్రభుత్వ నుండి ఏ హామీ పొందకుండా కనీసం ఆక్రమించిన భూములు పట్టాలు చేయకుండా ఎట్లా విరమిద్దామని చర్చ కొనసాగింది. ఇంకొక వైపు నెహ్రూ మాత్రం పోరాటం విరమిస్తే తప్ప మీతో మాట్లాడేది లేదన్నారు.

కొందరు బాహాటంగా విరమణకు సిద్ధమయ్యారు. ఆత్మరక్షణలో ఉన్న పార్టీ ముఖ్యంగా పుచ్చలపల్లి సుందరయ్య, బసవ పున్నయ్య, సంద్ర రాజేశ్వరరావు లు పోరాటం విరమణకు సిద్ధపడలేదు. కానీ సామాన్య కార్యకర్తలు చంపబడటం ఆపేదెట్లా అని తర్జనభజన పడి తుదకు 21 అక్టోబర్ 1951 పోరాటం విరమిస్తున్నట్లు పుచ్చలపల్లి సుందరయ్య రేడియో ద్వారా ప్రకటన చేశారు. దాంతోతెలంగాణలో కమ్యూనిస్టు పార్టీ మీద నిషేధం ఎత్తి వేయలేదు. కానీ ఆంధ్రాలో మాత్రం ఎత్తివేశారు. ఈ మధ్యకాలంలో జెఎన్. చౌదరి నిజాం మతస్థుల పైన చేయించిన దాడులు నెహ్రూ దృష్టి కి వచ్చి ఆయనను తొలగించి వెల్లోడిని నియమించారు. వెల్లోడి వచ్చిన తర్వాత దాడులు, హత్యలు కమ్యూనిస్టులపై ఎక్కువగా జరిగాయి. ఇంకో పక్కన రక్షిత కౌలుదార్ల చట్టం తెచ్చి ఆరు సంవత్సరాలకు ఎవరి భూమినైనా కాస్తు చేస్తే వారిని ఇష్టం లేకుండా తొలగించే ప్రయత్నం చేశారు. భూమి అమ్మాలన్నా, కొనాలన్నా ఆర్డీవో అనుమతిని ఇస్తేనే జరిగేది. దాంతో భూములను అమ్మడం కష్టమైంది. దీనికి విరుగుడుగా కోర్టులోఎవరి పేరు మీద అయితే భూమి ఉందో వారు కోర్టుకు వెళ్లి ఈ భూమికి నాకు సంబంధం లేదు. అని ఒప్పుకోలు డిగ్రీ చేస్తే ఆ భూమి ఎవరైతే కొనుక్కున్నారో వాని పేరు మీద మారేది. దీంతో గ్రామాలలో భూముల అమ్మకం ఎక్కువైంది. భూస్వాములు భూముల అమ్ముకొని నగరాలలో ఇళ్ల స్థలాలు, సేద్య భూములు వదిలిపెట్టి పాకిస్తాన్ కి వెళ్ళిపోయిన వారి భూములను కారు చౌకగా కొని పట్టణాలలో కోట్ల ఆస్తులు పెంచుకున్నారు. ఈ దశలో వినోబా భావే తెలంగాణకు వచ్చి భూస్వాముల దగ్గర అడిగి భూమి తీసుకొని దాని పేదలకు పంచే కార్యక్రమం మొదలుపెట్టాడు. దాన్ని భూదాన యజ్ఞంగా ప్రచారం చేశారు. ఇక పోరాటం తో పనిలేదు. భూస్వాములే భూములు వదిలిపెడుతున్నారని ప్రచారం మొదలైంది.



నా గెలుపు ప్రజా గెలుపు

- **భువనగిరి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి**



తన గెలుపు ప్రజాగెలుపని భువనగిరి నియోజకవర్గంలో రెండు సార్లు మంచి మెజార్టీతో గెలిచి మూడోసారి హ్యాట్రిక్ సాధిస్తానని భువనగిరి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. నియోజకవర్గ అభివృద్ధికి పెద్దపీట వేశానని, పార్టీలో అసమ్మతి లేదని, సామాజిక వర్గాలకు సమన్యాయం చేశానని తెలిపారు. నవతెలంగాణతో ముఖాముఖి...

నవతెలంగాణ-భువనగిరి

ఈసారి పోటీ ఎలా ఉంటుంది ?

బీఆర్ఎస్‌కు పటిష్టమైన నాయకత్వం, విశ్వాసమైన కార్యకర్తలు ప్రజల మన్ననలు ఉన్నాయి. అందరికీ అందుబాటులో ఉంటున్నాను. పోటీలో నేను ప్రజల ఆశీర్వాదంతో తప్పక గెలుస్తాను. అందుకే నాది ప్రజా గెలుపు.

అసంతృప్తి వాదులు సొంత పార్టీలో ఉన్నారు కదా ?

పార్టీలో అసంతృప్తివాదులు లేరు. భిన్నాభిప్రాయాలు ఉన్నాయి. వాటిని సమన్వయ పరచుకొని వారి సూచనలతో ముందుకు పోతున్నాను. తన పనితీరును ప్రజల్లో తనపై ఉన్న అభిమానాలను చూసి రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ మొదటి విడతలోనే తనకు బీఆర్ఎస్ బీఫామ్ ఇచ్చారని తెలిపారు.

నియోజకవర్గంలో అభివృద్ధి ఎలా ఉంది ?

జిల్లాలో అన్ని నియోజకవర్గాల్లో కంటే భువనగిరి నియోజకవర్గం అభివృద్ధిలో ముందుకు పోతుంది. నిర్మించిన డబల్ బెడ్ రూమ్ లను అర్హులైన పేదలకు లాటరీ పద్ధతి ద్వారా కేటాయించాము. గృహలక్ష్మి పథకం పట్టాలు అందజేశాము. అర్హులైన వారందరికీ పింఛన్లు అందజేస్తున్నాము. రైతు బంధు పథకం, దళిత బంధు పథకం, బీసి బంధు పథకం చేపట్టాము .భువనగిరి పట్టణం ,స్థానిక పెద్ద చెరువు, రాయగిరి చెరువు సుందరీకరణతో పాటు మినీ ట్యాంక్ బండ్ గా తయారు చేసాము. ఆహ్లాదకరమైన వాతావరణం నెలకొంది. అతి పురాతమైన రాయగిరి వెంకటేశ్వర స్వామి మెట్ల బావిని పునరుద్ధరించి ప్రజలకు అందుబాటులోకి తెచ్చి గార్డెన్ ఏర్పాటు చేశాం. పెద్ద ఎత్తున ప్రజలు వచ్చే విధంగా ఏర్పాటు చేశాం. భువనగిరి, వలిగొండ, పోచంపల్లి, బీబీనగర్ మండలాల్లో, పట్టణ కేంద్రాల్లో సీసీ రోడ్లు, డ్రైనేజీలు, మొక్కల పెంపకం చేశాం. జిల్లా వైద్య ఆసుపత్రిలో మెరుగైన వైద్య సేవలు ప్రజలకు అందుతున్నాయి. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలతో పాటు నూతనంగా అర్బన్ వైద్యశాలలు మహిళా వైద్యశాలలు ఏర్పాటు చేశాం. ఎయిమ్స్‌లో వైద్య సౌకర్యం మరింత పెంపుదల చేయాలని, ఎప్పటికప్పుడు డిమాండ్ చేస్తున్నాము. సోషల్ వెల్ఫేర్ మహిళా డిగ్రీ కళాశాల భువనగిరి పట్టణానికి మంజూరై భవనం లేకపోవడంతో బీబీనగర్‌లో ఏర్పాటు చేశాం. కళాశాల భువనగిరిలో ఏర్పాటు చేస్తాము. ఉపాధి అవకాశాలు మెరుగు పరిచేందుకు భువనగిరిలో ఇంటిగ్రేటెడ్ మార్కెట్, రైతు బజార్ విస్తరణ, పట్టణంలో రోడ్ల విస్తరణ, విద్యుద్దీకరణ పెద్ద ఎత్తున జరిగింది. బస్వాపురం రిజర్వాయర్ పూర్తి అయ్యే దశలో ఉంది. నిర్వాసితులకు నష్టపరిహారం తో పాటు ఇండ్ల పట్టాలను అందజేశాము జిల్లాలో ఉన్న జర్నలిస్టులకు ఇంటి స్థలాలు కేటాయింపు చేశాం. భువనగిరి పట్టణంలో క్రీడాకారులకు, వాకర్స్ కు అనువైన గ్రౌండ్‌ను ఏర్పాటు చేశాం.త్వరలోనే అర్హులైన ఇండ్లు లేని నిరుపేదలకు ప్రభుత్వ భూమి కేటాయించే విధంగా కృషి చేస్తాం.

ప్రజల్లో తమ పార్టీకే ఆదరణ పెరిగిందని కాంగ్రెస్ అంటోంది ?

భువనగిరి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎలా ఉన్నారో మీకు తెలిసిందే. అడుగడుగున వర్గపోరు ఉంది. ఎంపీ, మాజీ డీసీసీ అధ్యక్షుల మధ్య వివాదము. రాజీనామాలు, తిరిగి పార్టీలో చేరడం అసంతృప్తి వాదుల విమర్శలు, నిలకడ లేని నాయకత్వం చేష్టలతో ప్రజలలో కాంగ్రెస్ పార్టీ పై నమ్మకం పోయింది. కాంగ్రెస్ పార్టీ జిల్లాలో రెండు సీట్లు బీసీలకు టికెట్ ఇస్తానన్న మాటకే డీసీసీ అధ్యక్షులు రాజీనామా చేశారు. బీఆర్ఎస్‌లో పార్టీలో చేరి ఇక్కడ విధానాలు క్రమశిక్షణకు తట్టుకోలేక తిరిగి ఆ పార్టీలోనే చేరారు. కేసీఆర్ సంక్షేమ పథకాల ముందు కాంగ్రెస్ చెబుతున్నా ఆరు గ్యారెంటీలు కొట్టుకపోతాయి. ఈ రాష్ట్రం, భువనగిరి నియోజకవర్గం బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి జరుగుతుందని ప్రజలు నమ్మకంతో ఉన్నారు. కాంగ్రెస్‌లో ఇటీవల చేరిన ఇతర పార్టీల రాష్ట్రస్థాయి నాయకులు తెలంగాణ ఉద్యమకారులు బీఆర్ఎస్ లో చేరారు.

బీఆర్ఎస్‌లో సామాజిక న్యాయం కొరవడిందని అంటున్నారు ?

భువనగిరి నియోజకవర్గంలో సామాజిక సమన్యాయం జరుగుతోంది. జిల్లా రైతు సమన్వయ సమితి కన్వీనర్, జిల్లా గ్రంథాలయ సంస్థల చైర్మెన్, వ్యవసాయ మార్కెట్ కమిటీలు, ఎంపీపీలు, జడ్పీటీసీలు, ఎంపీటీసీలు మున్సిపల్ చైర్మెన్, వైస్ చైర్మెన్, గ్రామ పంచాయతీ సర్పంచ్, పార్టీ పదవులలో, ఇతర పదవులలో సామాజిక సమన్యాయం పూర్తిస్థాయిలో జరిగింది. చైతన్యవంతమైన క్రమశిక్షణ కలిగిన నాయకత్వము కార్యకర్తలు పెద్ద ఎత్తున ఉండడం వారు పదవులు ఆశించడం సహజమే. అందరికీ సామాజిక న్యాయంతో పదవులు వరిస్తున్నాయి. మిగతా వారికి పూర్తిస్థాయిలో దశలవారీగా పదవులు అలరిస్తాయి. భువనగిరి నియోజకవర్గంలో అందరికీ సమచిత సమా న్యాయం జరుగుతుంది.

లా అండ్ ఆర్డర్ ఎలా ఉంది ?

గతంలో భువనగిరి నియోజకవర్గంలో ఉన్న పరిస్థితులు రాష్ట్రస్థాయిలో తెలుసు. ప్రస్తుతం పూర్తి స్థాయిలో లాండ్ ఆర్డర్ కేసీఆర్ సహకారంతో పోలీసులు కంట్రోల్ లో పెట్టడంలో తన వంతు పాత్ర ఉందన్న విషయం అందరికీ తెలిసిందే.

నియోజకవర్గ ప్రజలకు మీరిచ్చే సందేశం ?

ప్రజలు విద్యకు ప్రాధాన్యత ఇవ్వాలి. ప్రభుత్వ ఉద్యోగాలతో పాటు స్వయం ఉపాధి కోసం ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి. అమలు కాని పథకాల హామీలకు ప్రలోభాలను ప్రజలు గుర్తించి ఆ పార్టీలకు తగిన బుద్ధి చెప్పాలి. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం తేవడంతో పాటు అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి విద్య, వైద్యం, ఆరోగ్యం, వ్యవసాయం ,ఉపాధి తో పాటు మహిళల భద్రతకు, దివ్యాంగులకు రక్షణ కు పెద్దపీట వేస్తున్న కేసీఆర్ నాయకత్వంలో ఉన్న బీఆర్ఎస్ పార్టీకి ప్రజలు మరింత అండదండలు ఇస్తూ బాసటగా నిలవాలి. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో కారు గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు.

ఆరు గ్యారెంటీ స్కీములను గ్యారెంటీగా అమలు చేస్తాం

- **నకిరేకల్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వేముల వీరేశం**



నవతెలంగాణ- చిట్యాల టౌన్

సంక్షేమ ఫలాలు సామాన్యునికి చేరాలంటే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలని నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వేముల వీరేశం అన్నారు. పట్టణ కేంద్రంలో శుక్రవారం కనకదుర్గ దేవాలయంలో వీరేశం దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. సర్వీస్ రోడ్డులో గల కాంగ్రెస్ పార్టీ ఎన్నికల కార్యాలయాన్ని ప్రారంభించారు. అనంతరం బీఎన్‌రెడ్డి ఫంక్షన్ హాల్ లో జరిగిన చిట్యాల మున్సిపాలిటీకి చెందిన ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సోనియా గాంధీ తెలంగాణ ఇస్తానని చెప్పి మాట తప్పకుండా తెలంగాణ ఇచ్చిందన్నారు. అదే రకంగా 6 గ్యారంటీ స్కీములను స్వయంగా సోనియా గాంధీ ప్రకటించిందని వీటిని కూడా తప్పకుండా కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చినంక అమలు చేసి తీరుతుందని అన్నారు. అధికార పార్టీకి చెందిన బొబ్బలి రామ్ రెడ్డి ఆధ్వర్యంలో 30 మంది వేముల వీరేశం సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ప్రతి కాంగ్రెస్ కార్యకర్త సైనికుల వలె పనిచేసి నకిరేకల్ శాసనసభ్యులుగా తనను గెలిపించాలని కోరారు . ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పోకల దేవదాసు, దూదిమెట్ల సత్తయ్య యాదవ్, కౌన్సిలర్లు జడల పూలమ్మ చిన్న మల్లయ్య యాదవ్, రేమిడాల లింగస్వామి యాదవ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు జడల చిన్న మల్లయ్య, ఆవుల యాదయ్య, ఎద్దులపురి కృష్ణ గుడిపాటి లక్ష్మీ నరసింహ ,జంపాల వెంకన్న ,బట్టు ఐలేష్, జిట్ట చిన్నస్వామి, పాల శివ, జిట్ట బిక్షం తదితరులు పాల్గొన్నారు.

నా హయాంలోనే నాగార్జునసాగర్ అభివృద్ధి

- **మాజీ సీఎల్పీ నేత కుందూరు జానారెడ్డి**

నవతెలంగాణ-తిరుమలగిరి సాగర్



నాగార్జునసాగర్ నియోజకవర్గ అభివృద్ధి తన హయాంలోనే జరిగిందని కాంగ్రెస్ మాజీ సిఎల్పీ నేత కుందూరు జానారెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన కాంగ్రెస్ కార్యకర్తల సమావేశంలో నాగార్జున సాగర్ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి కుందూరు జయవీర్ కలిసి ఆయన మాట్లాడారు ..తన హయాంలో ప్రతి గ్రామానికి ,మారుమూల తండాలకు రోడ్లు, కరెంటు, తాగునీటి సదుపాయం తానేకల్పించానని తెలిపారు. అనంతరం రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షుడు సాగం రాఘవరెడ్డి ఎర్ర చెరువు తండా మాజీ ఎంపీటీసీ బీలు నాయక్ , తిరుమల సాగర్ మండల కో ఆప్షన్ షేక్ రహీం పసుపులేటి కృష్ణ రదపాక కలమ్మ, ఈగల రావులమ్మ ,ఎర్ర చెరువు తండా ఉపసర్పంచ్ రమేష్ నాయక్ , తునికి నూతల, నేతాపురం, తిరుమ లగిరి, ఎల్లాపురం ,అల్వాల ,ఎర్ర చెరువు తండా ,రాజవరం , కిచ్యతండా, బోజతండ తదితర గ్రామాల నుంచి సుమారుగా 250 కుటుంబాలు కాంగ్రెస్‌లో చేరారు. ఈ కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షుడు శంకర్ నాయక్ ,కుందూర్ రఘువీర్ ,ఎంపీటీసీ పుట్లూరు రాజశేఖర్ రెడ్డి, తిరుమలగిరి సర్పంచ్లు శ్రవణ్ కుమార్ ,పెంకీసుక పాపిరెడ్డి, కర్నాటి లింగారెడ్డి, రమావత్ కృష్ణ నాయక్, శాగం పెద్దిరెడ్డి ,తుమ్మలపల్లి శేఖర్ రెడ్డి, ఎడవెల్లి వల్లభ రెడ్డి , గడ్డం సాగర్ రెడ్డి , తదితరులు పాల్గొన్నారు.

హెచ్ఐవి పేషెంట్లను పీహెచ్‌సీలవారిగా పర్యవేక్షించాలి

- **కలెక్టర్ ఆర్‌వి.కర్ణన్**

నవతెలంగాణ- నల్గొండ కలెక్టరేట్

హెచ్ఐవి పేషెంట్లను పీహెచ్‌సీల వారిగా పర్యవేక్షించాలని కలెక్టర్ ఆర్‌వి.కర్ణన్ వైద్య ఆరోగ్యశాఖ అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు, డాక్టర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, హెచ్ఐవి పేషంట్ల వివరాలను ప్రతి పీహెచ్‌సీవారిగా వర్గీకరించి వారికి జాబితాలను పంపాలన్నారు. ఆయా పీహెచ్‌సీ డాక్టర్లు హెచ్ఐవి పేషెంట్లకు అందుతున్న వైద్య చికిత్సలను, రిపోర్టులను విధిగా పరిశీలించాలన్నారు. టీబీ కేసులను గుర్తించడానికి జిల్లాలోని డిండి, చందంపేట, చింతపల్లి, బొడ్డుపల్లి, తదితర ప్రాంతాలలో ప్రత్యేకంగా టీబీ టెస్టు నిర్వహించినందున ఆయా ప్రాంత కేసుల వివరాలను, వారి ఆరోగ్య పరిస్థితిలను డాక్టర్లు కలెక్టర్‌కు వివరించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్, డిఎం అండ్ హెచ్ ఓ కొండలరావు, తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించాలి

నవతెలంగాణ -చిట్యాల టౌన్

చిట్యాల పట్టణ కేంద్రంలో చిట్యాల తహసిల్దార్ దశరథ ఆధ్వర్యంలో ఎలక్షన్ కమిషన్ ఆదేశాల మేరకు బూత్ స్థాయి అవగాహన సదస్సు ను నిర్వహించారు ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ తం ఓటు హక్కును వినియోగించుకోవాలని తెలంగాణలో ఎన్నికలలో ఎటువంటి అవకతవకలు జరగకుండా విశ్వసనీయంగా, సజావుగా జరగటానికి అందరూ సహకరించాలని ప్రతి ఒక్కరూ ఎలాంటి ప్రభావాలకు లొంగకుండా నిష్పక్షపాతంగా స్వేచ్ఛపూరిత వాతావరణంలో తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో స్థానిక చిట్యాల ఎస్ఐ ఇరుగు రవి , అంగన్వాడీలు చిట్యాల ఎమ్మార్వో దశరథ చిట్యాల ఎస్ఐ ఇరుగు రవి మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి ఆశా వర్కర్లు బూత్ స్థాయి అధికారులు పాల్గొన్నారు

తప్పుడు ప్రచారాన్ని ఖండిస్తున్నాం

- **సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు మన్నె కృష్ణార్జున రెడ్డి**

నవతెలంగాణ- నల్గొండ కలెక్టరేట్

రెండు మూడు రోజులుగా నల్గొండ మండలానికి చెందిన సర్పంచులు, ఎంపీటీసీలు పార్టీ మారుతున్నారని కొంతమంది అపోహలు సృష్టించే విధంగా, ప్రజలను కన్ఫ్యూజ్ చేసే విధంగా తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని, ఈ విషయాన్ని తాము ముక్తకంఠంతో ఖండిస్తున్నామని బి ఆర్ ఎస్ పార్టీ సర్పంచ్ ల ఫోరం అధ్యక్షులు మన్నె కృష్ణార్జున రెడ్డి తెలిపారు. గ్రామాలలో మా పార్టీ ద్వారా, మా ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి ద్వారా మేము చేసిన అభివృద్ధిని చూసి గ్రామాలలో ఓట్లు అడగలేని కాంగ్రెస్ పార్టీ నాయకులు అసత్యపు ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. శుక్రవారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి నాయకత్వంలో మేమంతా కలిసికట్టుగా పనిచేస్తూ గ్రామాలను ఎంతో అభివృద్ధి చేస్తున్నామని, 360 రోజులు అందుబాటులో ఉంటూతాము ఏ క్షణం ఫోన్ చేసిన మా గ్రామాల సమస్యలు తీరుస్తూఎంతో దగ్గరయ్యారని, అభివృద్ధి ప్రధాన అజెండంగా ముందుకు సాగుతున్న కంచర్లను ఓట్లతో ఢీకొనే శక్తి లేని కొందరు దుష్ప్రచారాలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో పలు గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, తదితరులు పాల్గొన్నారు.



అభివృద్ధి చూసి గెలిపించండి

- **బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చిరుమర్తి లింగయ్య**

నవతెలంగాణ - నార్కట్ పల్లి

కసీఆర్ నాయకత్వంలో నకిరేకల్ నియోజకవర్గానికి అత్యధికంగా నిధులు తీసుకొచ్చి అభివృద్ధి చేశానని, తాను చేసిన అభివృద్ధిని చూసి గెలిపించాలని బీఆర్ఎస్ నకిరేకల్ ఎమ్మెల్యే అభ్యర్థి చిరుమర్తి లింగయ్య కోరారు. శుక్రవారం పట్టణంలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో భాగంగా జరిగిన రోడ్ షోలో నకరేకల్ ఇన్‌చార్జి బడుగు లింగ యాదవ్‌తో కలిసి ఆయన మాట్లాడుతూ మునుపెన్నడూ లేని విధంగా నకరేకల్ నియోజకవర్గ అభివృద్ధి చెందిందని, పేర్కొన్నారు. నకిరేకల్ ప్రజలు నన్ను గతంలో ఆదరించిన విధంగానే జరగబోయే ఎన్నికల్లో కూడా ఆదరిస్తారని గెలుపు తనదే నని చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్ రేగట్టే మల్లికార్జున్ రెడ్డి, ఎంపీపీ సూది రెడ్డి ,నరేందర్ రెడ్డి, పార్టీ మండల అధ్యక్షులు బైరెడ్డి కరుణాకర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలి

నవతెలంగాణ-సూర్యాపేట



శ్రీ సంతోషి మాత అమ్మవారి చల్లని ఆశీస్సులతో ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని మునిసిపల్ కమిషనర్ పి.రామాంజులరెడ్డి అన్నారు.శుక్రవారం స్థానిక శ్రీ సంతోషిమాత దేవాలయంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ప్రత్యేక పూజలు చేసిన అనంతరం ఆయన మాట్లాడారు.ఆధ్యాత్మికతతోనే మానసిక ప్రశాంతత లభిస్తుందన్నారు. విజయదశమి పండుగను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని కోరారు.ఈ సందర్భంగా దేవాలయములో ఏర్పాటుచేసిన అన్నప్రసాద కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో శ్రీ సంతోషిమాతా దేవాలయ అధ్యక్ష కార్యదర్శులు నూక వెంకటేశం గుప్తా, బ్రాహ్మణపల్లి మురళీధర్, కొత్త మల్లికార్జున్, పబ్బా ప్రకాష్, పాలవరపు రామమూర్తి, తాళ్లపల్లి రామయ్య బ్రాహ్మణపల్లి బ్రహ్మయ్య గోపారపురాజు, మున్సిపల్ అధికారులు ఎస్ఎస్ఆర్ ప్రసాద్, సుమంత్, దేవాలయ మేనేజర్ బచ్చు పురుషోత్తం, దేవాలయ ప్రధానార్చకులు ఇరువంటి శివరామకృష్ణశర్మ తదితరులు పాల్గొన్నారు.

నేరేడుచర్ల : అంగరంగ వైభవంగా కన్నుల పండుగగా శ్రీ విజయదుర్గ అమ్మవారి శరన్నవరాత్రి ఉత్సవాలు నేరేడుచర్ల లోని విజయ దుర్గ ఆలయంలో జరుగుతున్నాయి.ఈ సందర్భంగా శుక్రవారం జరిగిన మహా అన్నదాన కార్యక్రమాన్ని ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి ప్రారంభించారు. అంతకుముందు ఆలయంలోని ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమాలలో స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

26న మునుగోడులో సీఎం కేసీఆర్ ఆశీర్వాద సభ

- **సభాపర్వాట్లను పకడ్బందీగా నిర్వహించాలి**
- **ఎస్పీ అపూర్వరావు**

నవతెలంగాణ -మునుగోడు



ఈనెల 26న మునుగోడు మండలంలోని చౌటుప్పల్ రోడ్‌లో నిర్వహంచనున్న ఆశీర్వాద సభకు సీఎం కేసీఆర్ రానున్నందున అవసరమైన ఏర్పాట్లను అధికారులు ముమ్మరంగా కొనసాగిస్తున్నారు. శుక్రవారం జిల్లా ఎస్పీ అపూర్వరావ్ సభ ఏర్పాట్లను , హెలికాప్టర్ ల్యాండింగ్ స్థలమును , సభకు విచ్చేసే వాహనాలకు పార్కింగ్ స్థలం ను పరిచరించారు . ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సభ ఏర్పాటల్లో నిర్లక్ష్యం వహించకుండా పకడ్బందీగా నిర్వహించాలని సూచించారు . సభ సమయంలో ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా వాహనాలకు అవసరమైన పార్కింగ్ స్థలం వద్ద సూచన బోర్డులను ఏర్పాటు చేయాలని సూచించారు . హెలికాప్టర్ ల్యాండింగ్ స్థలంలో ఉన్న విద్యుత్ స్తంభాలను , వైర్లను తొలగించాలని అన్నారు . ఈ కార్యక్రమంలో డీఎస్పి శ్రీధర్ రెడ్డి , ఎస్ బి డిఎస్ పి సామ్ నారాయణ సింగ్ , చండూరు సిఐ వెంకటయ్య , ఎస్సై వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

రూ. 5.80 లక్షల నగదు స్వాధీనం

నవతెలంగాణ-మిర్యాలగూడ



ఎన్నికల కోడ్ అమల్లో భాగంగా మిర్యాలగూడ రూరల్ పోలీసులు శుక్రవారం రైల్వే స్టేషన్లో తనిఖీలు చేశారు. ఈ తనిఖీల్లో పల్నాడు జిల్లా దాచేపల్లి మండలం వెంకటాపురం గ్రామానికి చెందిన బూత్పురి వెంకటరెడ్డి బ్యాగ్లో రూ. 5.80లక్షలు నగదు తరలిస్తుండగా పట్టుకున్నట్లు రూరల్ ఎస్సై నర్సింహులు తెలిపారు. పట్టుబడిన నగదును సీజ్ చేసి ఉన్నతధికారులకు అప్పగించినట్లు పేర్కొన్నారు.

చంద్రబాబుకు బెయిల్ మంజూరు చేయాలి

నవతెలంగాణ-సంస్థాన్ నారాయణపురం

మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు బెయిల్ మంజూరు చేయాలంటూ.. టీడీపీ మునుగోడు నియోజకవర్గం ఇన్చార్జి జక్కలి ఐలయ్య యాదవ్ గురువారం మండల కేంద్రంలోని శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల అధ్యక్షులు ఏర్పుల సుదర్శన్, మండల ప్రధాన కార్యదర్శి అవ్వరీ సుబ్బారావు, మండల ఉపాధ్యక్షులు ముత్యాల విజయ్ కుమార్, కొలను వేణుగోపాల్ రెడ్డి, మాజీ సర్పంచ్ శ్రీపతి రాం రెడ్డి, నాయకులు నర్రి నరసింహ, పగిల్ల రవీందర్ పాల్గొన్నారు.

దళితుల జనాభా దామాషా ప్రకారం బడ్జెట్‌లో నిధులు కేటాయించాలి

- తెలంగాణ వ్యవసాయకార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు నాగయ్య

నవతెలంగాణ-సూర్యాపేట



దళితుల జనాభా దామాషా ఆధారంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బడ్జెట్లో నిధులు కేటాయించి దళితుల అభివృద్ధికి ఖర్చు చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు జి.నాగయ్య డిమాండ్ చేశారు.శుక్రవారం స్థానిక యూటీఎఫ్ జిల్లా కార్యాలయంలో ఏఐఏడబ్ల్యూ, కేవీపీఎస్, బీకేఎంయూ,డీఎస్ఎం జిల్లా కమిటీల ఆధ్వర్యంలో"రాజ్యాంగం, రిజర్వేషన్ల రక్షణ, దేశవ్యాప్తంగా ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ ఏర్పాటు, దళితులపై జరుగుతున్న దాడులు హత్యలు అరికట్టాలని డిమాండ్ చేస్తూ రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.భూమి లేని దళిత కుటుంబాలను గుర్తించి ప్రభుత్వం భూమిలేని పేదలకు మూడెకరాల చొప్పున పంపిణీ చేయాలని కోరారు.ప్రయివేట్ రంగంలో రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేశారు.ప్రయివేట్ విద్య, వైద్యసంస్థలలో ఫీజుల నియంత్రణకు ప్రత్యేకచట్టాలు తేవాలన్నారు.ప్రభుత్వరంగ సంస్థలను ప్రైవేటీకరణ చేసే ఆలోచనలు మానుకోవాలని హితవుపలికారు.ప్రభుత్వ ఉద్యోగుల ప్రమోషన్లలో రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేశారు.ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ చట్టాన్ని ప్రతిష్టంగా అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.అట్రాసిటీ కేసుల పరిష్కారానికి ప్రత్యేక ఫాస్ట్‌టాక్ కోర్టులను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.అంటరానితనం, కుల వివక్షకు వ్యతిరేకంగా ప్రభుత్వాలే ప్రచార ఉద్యమాన్ని నిర్వహించాలన్నారు. దళిత,గిరిజన మహిళలపై జరుగుతున్న హత్యలు, అత్యాచారాలను నియంత్రించాలని కోరారు.కులాంతర వివాహాలు చేసుకున్న జంటల రక్షణ కల్పనకు ప్రత్యేక చట్టం తేవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఉన్నత విద్యా సంస్థలలో కుల వివక్షత నిర్మూలనకు రోహిత్ వేముల చట్టాన్ని తేవాలని డిమాండ్ చేశారు.దళిత, గిరిజనులు విదేశీ చదువుకు ఎంత ఖర్చయితే అంత ఖర్చును రాష్ట్ర ప్రభుత్వమే భరించాలన్నారు.దళితులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ డిసెంబర్ 4న జరిగే చలో ఢిల్లీకి దళితులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ములకలపల్లి రాములు, దళిత హక్కుల పోరాట సమితి జిల్లా కన్వీనర్ రెమిడాల రాజు అధ్యక్షవర్గంగా వ్యవహరించిన ఈ సమావేశంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టిపల్లి సైదులు, కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కోట గోపి, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం(బీకేఎంయూ) జిల్లా ప్రధాన కార్యదర్శి ధూళిపాళ్ల ధనుంజయ నాయుడు, మాల మానాడు రాష్ట్ర అధ్యక్షులు తల్లమల్ల హసేన్, బీఎస్పీ జిల్లా నాయకులు దాసరి రాములు, రైతు కూలి సంఘం రాష్ట్ర కన్వీనర్ బుద్ద సత్యనారాయణ, బహుజన మహాసభ జిల్లా అధ్యక్షులు నారబోయిన వెంకట్, ప్రజావిముక్తి సెంటర్ జిల్లా బాధ్యులు కరీం, ఎల్‌హెచ్‌పీఎస్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ధరావత్ నాగేందర్‌నాయక్, ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి ధనియాకుల శ్రీకాంత్‌వర్మ, జీఎంపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి వీరబోయిన రవి, వ్యవసాయకార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు సోమపంగ జానయ్య, ఆరే రామకృష్ణారెడ్డి, తెలంగాణ వ్యవసాయకార్మిక సంఘం బీకేఎంయూ జిల్లా ఉపాధ్యక్షులు రావుల సత్యం, సీపీఐ పట్టణ కార్యదర్శి బూర వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పథంలో ఆలేరు నియోజకవర్గం

- ఆలేరు శాసన సభ్యురాలు,రాష్ట్ర ప్రభుత్వ విప్ గొంగిడి సునీత

నవతెలంగాణ- ఆలేరుటౌన్



గత పాలకుల నిర్లక్ష్యానికి లోనైన ఆలేరు నియోజకవర్గం, గత తొమ్మిది సంవత్సరాల నుండి అభివృద్ధి పథంలో దూసుకుపోతుందని ఆలేరు శాసన సభ్యురాలు రాష్ట్ర ప్రభుత్వ వైపు గొంగిడి సునీత మహేందర్ రెడ్డి అన్నారు.రానున్న శాసనసభ ఎన్నికల పురస్కరించుకొని,నవ తెలంగాణతో ఆమె మాట్లాడారు. తన భర్త, ఉమ్మడి నల్లగొండ జిల్లా డీసీసీబీ చైర్మెన్ గొంగిడి. మహేందర్ రెడ్డి సహకారంతో గత 9 సంవత్సరాల నుండి ఆలేరు నియోజకవర్గం అభివృద్ధి చేసిన పనుల గురించి వివరించారు. 9 సంవత్సరాల నుండి ఆలేరు నియోజకవర్గం లోని ప్రజలకు అందుబాటులో ఉంటూ, అభివృద్ధికి దాదాపు 3000 వేలకోట్ల రూపాయలు నియోజకవర్గానికి తీసుకువచ్చాను. మిషన్ కాకతీయ ద్వారా చెరువులను పునరుద్ధరణ పనులు చేపట్టాను. కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా చెరువులు నియోజకవర్గంలో నింపాను. మల్లన్న సాగర్ ద్వారా, తుర్కపల్లి ,బొమ్మల రామారం మండలాలకు సాగు , త్రాగునీరు, గుండాల మండలానికి రిజర్వాయర్ నుండి సాగు తాగునీరు అందేలా చేశాను. సాగుతూ ఆగు నీరు పంపిణీతో ఎడారిగా ఉన్న ఆలేరు నియోజకవర్గం, సస్యశ్యామలంగా మారింది పాడి పంటలతో ఆలేరు నియోజకవర్గం కళకళలాడుతుంది. ముఖ్యమంత్రి కేసీఆర్ , రాష్ట్ర పురపాలక శాఖామంత్రి, కేటీఆర్ , ఆర్థిక శాఖామంత్రి, తన్నీరు . హరీష్ రావు, విద్యుత్ శాఖామంత్రి గుంటకండ్ల.జగదీశ్‌రెడ్డి ఉమ్మడి నల్లగొండ జిల్లా శాసనసభ్యులు ఆలేరు నియోజకవర్గం లోని ప్రజా ప్రతినిధుల సహకారంతోమరింత అభివృద్ధి కొరకు ప్రణాళిక సిద్ధం చేశాను. ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇస్తున్న హామీలు అమలు కానివని, మాయమాటలు చెబుతూ ప్రజలను అయోమయ స్థితి గురి చేసేందుకు కుట్ర చేస్తున్నారని , ప్రజలు ముఖ్యమంత్రి కెసిఆర్ సారాధ్యంలో జరుగుతున్న అభివృద్ధికి స్వాగతం తెలుపుతున్నారన్నారు. ఆలేరు నియోజకవర్గం లో 187 గ్రామాలకు బీటీ రోడ్లు, సీసీ రోడ్లు వేశానని, పల్లె దావకాన ఏర్పాటు చేసి భవన నిర్మాణాలు చేపట్టానన్నారు. మిషన్ కాకతీయ ద్వారా 534 చెరువుల పూడికతీత ,39 చెక్ డ్యాముల నిర్మాణం జరిగిందన్నారు.గ్రామ పంచాయతీలకు 52 కొత్త భవనాలు నిర్మించామన్నారు. 39 కొత్త గ్రామపంచాయతీలుగా, తండాలు గూడాలను ఏర్పాటు చేశామన్నారు . వర్గంలో మూడు కోట్లతో మైనారిటీ లకు పీర్లకోట్టాలు , కబ్రిస్తాన్ ప్రహరీ గోడ ,నిర్మాణాలు, కుల సంఘాలకు భవనాలు, కమ్యూనిటీ హాల్స్ పెంచడం జరిగిందన్నారు. తుర్కపల్లి మండలంలో పొడు భూముల పంపిణీ విషమన్నారు మాటూరు గ్రామంలో 93 ఎకరాలకు వ్యవసాయ భూమి పట్టాల అందజేశామన్నారు. ఆలేరు నియోజకవర్గ ప్రజలకు మరింత అభివృద్ధి పనులు సేవ చేసేందుకు మూడోసారి ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్నానని, ప్రజల నుండి తమకు అపూర్వ స్పందన మద్దతు లభిస్తుందని చెప్పారు.సొంత నిధులతో డయాలసిస్ సెంటర్ ఏర్పాటు ఎమ్మెల్యే గొంగిడి సునీత నా సొంత నిధులతో డయాలసిస్ సెంటర్ ఏర్పాటుతోపాటు పునాదిగాని కాలువ నిర్మాణానికి 56 లక్షలు వెచ్చించడం జరిగిందన్నారు. నిరుద్యోగ యువతకు ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో పోటీ పరీక్షల కొరకు, శిక్షణ తరగతులు ఏర్పాటు, ఉచితంగా పుస్తకాల పంపిణీ, పరిశ్రమలలో ఉద్యోగాల ఏర్పాటుకు క్యాంపులు ఏర్పాటు చేయడం జరిగిందని వివరించారు. నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి పథంలోకి తీసుకు వెళ్లేందుకు మూడోసారి ఎమ్మెల్యేగా తనను గెలిపించి ఆశీర్వదించాలని ప్రజలకి విజ్ఞప్తి చేశారు.

కాంగ్రెస్‌తోనే పేదప్రజల అభివృద్ధి



నవతెలంగాణ-భువనగిరి

రాష్ట్రంలో పేద ప్రజల అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వంతోనే జరుగుతుందని భువనగిరి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు పంజాల రామాంజనేయులు గౌడ్, పీసీసీ ప్రధాన కార్యదర్శి పోత్నక్ ప్రమోద్ కుమార్, మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్‌లు అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. భువనగిరి నియోజకవర్గంలో నేటి నుండి కాంగ్రెస్ 6 గ్యారంటీ పథకాలను ప్రజలలోకి తీసుకువెళ్లాలని కార్యకర్తలకు సూచించారు. కాంగ్రెస్ పార్టీ టికెట్ ఎవరికి వచ్చిన అందరం కలిసికట్టుగా కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం అహర్నిశలు కష్టపడి భువనగిరి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీని గెలిపించుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ కౌన్సిలర్లు ఈరపాక నరసింహ పడిగెల రేణుక ప్రదీప్ జిల్లా ఎన్ ఎస్ యు ఐ అధ్యక్షులు మంగ ప్రవీణ్ జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి నచ్చు నాగయ్య జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి చిన్నం శ్రీనివాస్ వలిగొండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యుగేందర్ రెడ్డి యువజన కాంగ్రెస్ అసెంబ్లీ ఉపాధ్యక్షుడు కొల్లూరి రాజు ఉడుత కార్తీక్ పట్టణ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ జిట్టా మల్లారెడ్డి ఓబిసి కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు కల్య నాగరాజు గ్యాస్ చిన్న పాల్గొన్నారు.

ఐద్వా ఆధ్వర్యంలో ఘనంగా బతుకమ్మ సంబురాలు

నవతెలంగాణ-నల్లగొండకలెక్టరేట్



ఐద్వ ఆధ్వర్యంలో దొడ్డి కొమరయ్య భవనంలో బతుకమ్మ సంబురాలను శుక్రవారం ఘనంగా ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు ప్రభావతి మాట్లాడుతూ బతుకమ్మ పండుగ విశిష్టతను వివరించారు.ఈ కార్యక్రమ ంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు ప్రభావతి, జిల్లా ఉపాధ్యక్షురాలు తుమ్మల పద్మ, పట్టణ కార్యదర్శి భూతం అరుణకుమారి, జిల్లా కమిటీ సభ్యురాలు మేకల వరుణ, లీగల్ సెల్ కమిటీ సభ్యురాలు మంజుల, మండల కార్యదర్శి జంజిరాల ఉమా, పుష్పలత, నుస్రత్, పద, స్వేచ్ఛ పాల్గొన్నారు.

ప్రచారంలో జోరు పెంచిన బీర్ల ఐలయ్య



నవతెలంగాణ-తుర్కపల్లి

యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండలంలో మొదటి విడత ఎన్నికల ప్రచారంలో భాగంగా గంధమల్ల గ్రామంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఆలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బీర్ల ఐలయ్య ప్రచారంలో జోరు పెంచారు. తుర్కపల్లి మండలంలో రెండు రోజులపాటు ప్రచారం కొనసాగనుంది. ఈ ప్రచారానికి వచ్చిన బీర్ల ఐలయ్యకు గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. మొదటి రోజు గంధమల్ల, ఇంద్రనగర్ వీరారెడ్డిపల్లి, ఎన్‌జి బండల్, కొనపూర్, ఇబ్రహీంపూర్, దత్తాయిపల్లి, వేల్పుపల్లి, వెంకటపురం, మల్కాపురం, బిల్యతాండ గ్రామాల్లో కొనసాగుతుంది. మాసాయిపేట గ్రామం నుండి సుమారు 50మంది కాంగ్రెస్‌లోకి చేరినట్టు తెలిపారు.



నెరవేరని పాలకుల హామీలు

- పత్తి,మిర్చి మార్కెట్ ఏర్పాటు నిల్

నవతెలంగాణ-మఠంపల్లి

జిల్లాలో అత్యధికంగా పత్తి,మిర్చి పండించే మండలాల్లో హుజూర్‌నగర్ నియోజకవర్గంలోని మేళ్లచెర్వు, మఠంపల్లి,చింతలపాలెం మండలాలు ఉన్నాయి.రెండు దశాబ్దాలుగా ఎన్నికల్లో పోటీ చేసిన అభ్యర్థులు గెలవగానే తమ పార్టీ అధికారంలోకి రాగానే పత్తి,మిర్చి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తామని హామీలిచ్చి ఎన్నికైన తర్వాత ఆ హామీలను మరిచిపోతున్నారు. రైతులు పండించిన పంటలు అమ్ముకోవాలంటే దళారులను ఆశ్రయించాల్సి వస్తుందని,ఈఎన్నికల్లో నైనా స్పష్టమైన హామీ ఇవ్వాలని కోరుతున్నారు.కొనుగోలు మార్కెట్, శీతల గడ్డంగులు కట్టిస్తామని రైతులకు రాతపూర్వకంగా హామీ ఇవ్వాలని కోరుతున్నారు.సాగర్ ఎడమకాల్వ పరిధిలోని చివరిమండలాలైన మఠంపల్లి, మేళ్లచెర్వు,చింతలపాలెం ప్రాంతాల్లో సాగర్ కాల్వ నీరు ఏనాడు సరిగా రాదు.దీంతో దశాబ్దాల కాలంగా వర్షధారంతో పండే పత్తి,మిర్చి పంటలు సాగు చేస్తున్నారు.మఠంపల్లి మండలంలోని రఘునాథపాలెం, వెంకటాయపాలెం,గుండ్లపల్లి, పెదవీడు ప్రాంతాల్లో,మేళ్లచెర్వు, చింతలపాలెం మండలాల్లో పూర్తిగా పత్తి,మిర్చి పంటలు సాగుచేస్తున్నారు.ఆయా మండలాల్లో పత్తి 18 వేల ఎకరాల్లో, 22 వేల ఎకరాల్లో మిర్చి సాగు చేస్తున్నారు.ఇంటిల్లిపాది ఆరుగాల కష్టపడి పంట పండిస్తే అమ్ముకునేందుకు అందుబాటులో మార్కెట్ సౌకర్యం ఉండదు.దాచుకునేందుకు ప్రభుత్వ గిడ్డంగులు లేకపోవడంతో దళారుల చేతుల్లో మోసపోవాల్సి వస్తుందని రైతులు వాపోతున్నారు. 2013లో చింతలపాలెం గ్రామంలో జరిగిన బహిరంగ సభలో అప్పటి సీఎం కిరణ్‌కుమార్‌రెడ్డి, మంత్రి ఉత్తంకుమార్‌రెడ్డిలు కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చినా నెరవేరలేదు.రాష్ట్రం ఏర్పడిన గతఎన్నికల్లో,ఉపఎన్నికల్లో సైతం బీఆర్ఎస్ నాయకులు ఇచ్చిన హామీ నెరవేరలేదని,వారి మాటలు,వాగ్దానాలు నీటిమూటలుగా మరాయంటున్నారు.రెండు,మూడేండ్లుగా రైతులు,రైతు సంఘాలు ఎన్నో ఆందోళనలు చేయగా ప్రయివేట్ గోదాముల్లో కొనుగోలుకేంద్రం ఏర్పాటు చేశారు.దీంతో రైతులు వారి చెప్పుచేతుల్లో ఉండాల్సిన పరిస్థితి ఏర్పడింది.రైతులకు ఇబ్బందులు లేకుండా రాబోయే ఎన్నికల్లో రాతపూర్వక హామీ ఇవ్వాలని రైతులు,రైతుసంఘాలు కోరుతున్నారు.

బీఆర్ఎస్, బీజేపీలను ఓడించాలి

- జూలకంటి
- వామపక్ష ప్రజాతంత్ర వాదులను గెలిపించండి



మిర్యాలగూడ:ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలను ఓడించాలని మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక సీపీఐ(ఎం) కార్యాలయంలో వేములపల్లి, మాడుగుల పల్లి పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తూ ప్రజలపై మోయలేని భారాలు మోపుతున్నారని విమర్శించారు. దేశంలో మత విద్వేషాలు సృష్టించి రాజకంగా లబ్ధి పొందాలని చూస్తున్నారని ధ్వజమెత్తారు. దేశ సంపదలను బడాబాబులకు అప్పచెప్పుతూ ప్రజలపై పన్నుల భారం మోపుతున్నారని చెప్పారు. రాష్ట్రంలో అధికారులు ఉన్న కేసీఆర్ పదేళ్ల కాలంలో అవినీతి అక్రమాలకు పాల్పడ్డారని విమర్శించారు. ప్రజలపై పన్నుల రూపంలో వసూలు చేసిన ధనాన్ని సంక్షేమ పథకాల పేరిట తమ సొంత కార్యకర్తలకు అప్పజెపుతూ ప్రజాధనాన్ని లూటీ చేస్తున్నారని ఆరోపించారు. ఎన్నికలవేళ అమలుకు నోచుకోని అనేక సంక్షేమ పథకాలు తీసుకొచ్చి ప్రజలను మభ్యపెడుతున్నారని చెప్పారు. అహంకారం నిరంకుశత్వంతో కెసిఆర్ పాలన సాగిస్తున్నాడని చెప్పారు. ఇలాంటి పార్టీలను జరగబోయే ఎన్నికల్లో ఓడించి బుద్ధి చెప్పాలన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎప్పటికప్పుడు ప్రజల్లోకి తీసుకెళ్లి ప్రజలను చైతన్యవంతులు చేయాలన్నారు. వామపక్ష ప్రజాతంత్ర వాదులను గెలిపించి చట్టసభలకు పంపించాలని కోరారు. ఈ సమావేశంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వీరేపల్లి వెంకటేశ్వర్లు వేములపల్లి మాడుగులపల్లి మండల కార్యదర్శిలు పాదూరి శశిధర్ రెడ్డి, రొండి శ్రీనివాస్, మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ(ఎం)పై అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించం

- విలేకర్ల సమావేశంలో డబ్బికార్ మల్లేశ్

నవతెలంగాణ-మిర్యాలగూడ



సీపీఐ(ఎం) పై అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించబోమని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేశ్ హెచ్చరించారు. శుక్రవారం స్థానిక సీపీఐ(ఎం) కార్యాలయంలో ఆయన విలేకరులతో మాటాడారు. ఇటీవల కొందరు పనిగట్టుకుని సీపీఐ(ఎం) అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారని ఆ పద్ధతిని మానుకోవాలని సూచించారు.సీపీఐ(ఎం) టికెట్ కేటాయించవద్దని చెప్పే హక్కు మీకు ఎవరు ఇచ్చారని అన్నారు. టికెట్ ఇచ్చే విషయంపై తమ పార్టీ రాష్ట్ర కమిటీ చూసుకుంటుందని , టికెట్ ఇవ్వద్దని చెప్పడం సరైనది కాదన్నారు. పైగా సీపీఐ(ఎం) అవమానపరిచే విధంగా సోషల్ మీడియాలో పోస్టులు పెడుతున్నారని వెంటనే మానుకోవాలని హెచ్చరించారు. మీ పార్టీ టికెట్లు అడుక్కోవాలంటే మీరు ఎక్కడైనా ధర్నా చేసుకోవచ్చని, ఎవరికైనా టికెట్ ఇవ్వాలని సూచించుకోవచ్చని, మీ టికెట్ కోసం మీ అధిష్టానం వద్ద ఏమైనా చేసుకోవచ్చని హితవు పలికారు. కానీ సిపిఎంకు టికెట్ ఇవ్వద్దని చెప్పడం సరైనది కాదన్నారు. దేశంలో రాష్ట్రంలో బిజెపి బీఆర్ఎస్ పార్టీలను ఓడించాలని లక్ష్యంతో ఇండియా కుటమిలో చేరామని, అధికారంలోకి రావాలని కాంగ్రెస్ కోరుకుంటుందని అందులో భాగంగానే దేశంలో రాష్ట్రంలో కలిసి పనిచేయాలని పార్టీలు నిర్ణయించుకున్నాయని తెలిపారు. పొత్తుల వల్ల రాష్ట్రంలో 40 నుంచి 50 స్థానాల్లో కాంగ్రెస్ కు కలిసి వస్తుందని, ఆ స్థానాల్లో సీపీఐ(ఎం)కు గెలుపు ఓటములు నిర్ణయించే స్థాయి ఉందన్నారు. సీపీఐ(ఎం)కు రెండు మూడు చోట్ల కాంగ్రెస్ సహకరిస్తే తప్పేమిటని ప్రశ్నించారు. పార్టీలు కలిసి పని చేయాలనుకున్నప్పుడు టికెట్ ఎవరికి వచ్చినా ఒకరికి ఒకరు సహకరించుకోవాలని సూచించారు. అనుచిత వ్యాఖ్యలు చేయడం మానుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర నాయకులు రవి నాయక్, డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు రవి నాయక్, జిల్లా కమిటీ సభ్యులు బావండ్ల పాండు, పాదూరి శశిధర్ రెడ్డి, పొదిల శ్రీనివాస్, రెవిడాల బిక్షం, వెంకట్‌రెడ్డి, వెంకటయ్య, ఎల్లయ్య, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్ మాయ మాటలకు మరోసారి మోసపోవద్దు



- మాజీ మంత్రి జానారెడ్డి పర్వేదుల లో 300 మందికి పైగా చేరిక
- మండలం లో కొనసాగుతున్న కాంగ్రెస్ పార్టీలో చేరికలు

నవతెలంగాణ-పెద్దవూర

పెద్దవూర మండలలో కాంగ్రెస్ పార్టీలో చేరికలు కొనసాగుతున్నాయి. శుక్రవారం మాజీ మంత్రి కుందూరు జానారెడ్డి, సాగర్ కాంగ్రెస్ అభ్యర్థి జయవీర్ రెడ్డి,రాష్ట్ర నాయకులు రఘు వీరెడ్డి మాజీ జెడ్పీ వైస్ చైర్మెన్ కర్నాటి లింగారెడ్డి సమక్షంలో మండలంలోని పర్వేదుల గ్రామం లో సర్పంచ్ దండమనోహర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఆయనతోపాటు బీఆర్ఎస్ కార్యకర్తలు, కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు వీరందరికి జానారెడ్డి పార్టీలోకి ఆహ్వానించారు.ఈసందర్భంగా జనారెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రన్ని కేసీఆర్ అప్పులపాలు చేశారని ప్రజలందరూ ఈ నిరంకుశ బీఆర్ఎస్ పాలనను అంతం చేయడానికి సిద్ధంగా ఉన్నారు అని అన్నారు.కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లోనే రూ.500 లకే గ్యాస్, మహిళలకు ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం,రేషన్ కార్డువున్న ప్రతి మహిళకు గృహలక్ష్మి కింద ప్రతి నెల 2500లు ఇస్తున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ చెప్పిందే చేస్తుంది, చేసేదే చెపుతుందని అన్నారు. నియోజకవర్గం లో ఈసారి తెలంగాణ లో కాంగ్రెస్ పార్టీ అధికారాన్ని హస్తగతం చేసుకుంటుందని తెలిపారు. నాగార్జున సాగర్ నియోజకవర్గం లో కాంగ్రెస్ అభ్యర్థి జయవీర్ అత్యధిక మెజార్టీ సాధిస్తుందని దానికి కాంగ్రెస్ శ్రేణులు సైనికుల్లా పనిచేస్తున్నారని అన్నారు.ఈ కార్యక్రమం లో మాజీ ఎంపీపీ రమావత్ శంకర్ నాయక్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తుమ్మల పల్లి చంద్రశేఖర్ రెడ్డి, జూలకంటి రంగారెడ్డి,భాస్కర్ నాయక్,శశిపాల్ రెడ్డి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

భువనగిరి గడ్డపై ఎగిరేది కాంగ్రెస్ జెండానే

- కుంభం అనిల్ కుమార్ రెడ్డి

నవతెలంగాణ-వలిగొండ రూరల్



భువనగిరి గడ్డపై ఎగిరేది కాంగ్రెస్ జెండానే, వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని ప్రజలు ఎవరూ అధైర్య పడద్దని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని వెంకటాపురం మత్స్యాద్రి వేములకొండ దేవస్థానంలో ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించి మాట్లాడారు. రాష్ట్రంలో నియంత పాలన కొనసాగుతుందని నేటి వరకు పేద ప్రజలకు రేషన్ కార్డు, పెన్షన్, ఇండ్లు ఇవ్వలేని ప్రభుత్వం ప్రజలకు చేసింది ఏమిటో చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నూతి రమేష్ రాజ్, జడ్పిటిసి వాకిటి పద్మా అనంతరెడ్డి, బోళ్ల లలిత శ్రీనివాస్, బెలిదే సునీత నాగేశ్వర్, కుందారపు యశోద కొమురయ్య, పసల జ్యోతి విజయానంద్, పాశం సత్తిరెడ్డి, ఉలిపే మల్లేశం, బద్దం సంజీవరెడ్డి, గరిసే రవి, కొత్త వెంకటేశం, పులిపలుపుల రాములు, కంకల కిష్టయ్య, ఎలిమినేటి సురేష్, కాసుల వెంకన్న, బత్తిని సహదేవ్ పాల్గొన్నారు.

అభివృద్ధి, సంక్షేమ పథకాలే అస్త్రాలు

- డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి

నవతెలంగాణ-రాజాపేట



అభివృద్ధి, సంక్షేమ పథకాలే అస్త్రాలుగా సబ్బండ వర్గాల సంక్షేమమే లక్ష్యంగా రూపొందించిన బీఆర్ఎస్ మ్యానిఫెస్టోను గడపగడపకూ తీసుకువెళ్లి గొంగిడి సునీత గెలుపే లక్ష్యంగా ప్రచారం చేయాలని డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి కార్యకర్తలకు సూచించారు. శుక్రవారం రాజపేట మండలం బసంతాపురం, నెమిల, బూరుగుపల్లి గ్రామాలలో ప్రచారం నిర్వహించి మాట్లాడారు. పింఛన్లు రూ.6016లకు పెంపు, ఆరోగ్య రక్ష రూ.15 లక్షలకు పెంపు, రైతుబంధు సాయం రూ.16 వేలు, రూ.400లకే వంట గ్యాస్ సిలిండర్ వంటి మ్యానిఫెస్టోలోని అంశాలను ప్రజలకు అర్థమయ్యేలా తెలియచేశారు. ఈ కార్యక్రమంలో ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ మోత్కుపల్లి జ్యోతి ప్రవీణ్, ఎంపీపీ బాలమణి, స్థానిక ఎడ్ల స్వరూప రాంరెడ్డి, ఎంపీటీసీ కవిత తిరుపతిరెడ్డి, మదర్ డైరీ డైరెక్టర్లు వెంకట్రాంరెడ్డి, గాల్ రెడ్డి, గొల్లపల్లి రామిరెడ్డి, రైతుబంధు అధ్యక్షులు లక్ష్మణ్, మండల పార్టీ అధ్యక్షులు నాగిత్తి రాజిరెడ్డి, కంచర్ల శ్రీనివాస్ రెడ్డి, కాకర్ల ఉపేందర్, సంధిలా భాస్కర్ గౌడ్ , గిరెడ్డి దామోదర్ రెడ్డి, తిరుమలేష్, జస్వంత్, ఎడ్ల బాల లక్ష్మి, పల్లె సంతోష్ ,మోతుపల్లి నవీన్ కుమార్, గుంటి మధుసూదన్ రెడ్డి, వస్పరి విష్ణు, జానకి రాములు, బాలరాజు, కిషన్ తదితరులు పాల్గొన్నారు.